జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | శనివారం 28 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 37 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

- గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదు
- తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ
- చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్
- 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస



**ముంబయి**

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన 'ఐడియాస్ ఆఫ్ ఇండియా – 2026' సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న 'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ - మిగతా 3లో



## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

- ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయన్న మోదీ
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసింది
- పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలి
- కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయి

# వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

- రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్: సీఎం చంద్రబాబు
- వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే
- 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా
- గృహ నిర్మాణం, వ్యవసాయరంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ఉద్యాన పంటల్లో రాయలసీమను నెంబర్‌వన్



**అమరావతి**

రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణంపై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తిచేసి ఇస్తామన్నారు. 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, - మిగతా 3లో




## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



- ఇజ్రాయెల్ ఎంబసీ అధికారులకు అమెరికా రాయబారి కీలక ఆదేశాలు
- వెంటనే ఇజ్రాయెల్‌ను వీడాలని రాయబారి ఆదేశాలు
- ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేనప్పటికీ, దేశం వీడితే మంచిదని సూచన
- అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని స్పష్టీకరణ



## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

- రెండు వాహనాలు ధ్వంసం!
- జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ వాహనాల ధ్వంసం
- నిందితుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన నీలాద్రిగా గుర్తింపు
- పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో మానసిక స్థితిపై అనుమానాలు
- ఘటనపై ఐజీ, ఎస్పీల విచారణ.. రాజకీయ కుట్ర కోణంలోనూ దర్యాప్తు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళగిరిలో జనసేన ప్రధాన కార్యాలయంలోకి ఓ అజ్ఞాత వ్యక్తి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లోని రెండు వాహనాలపై దాడి చేసి ధ్వంసం - మిగతా 3లో




## తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

- ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు!
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- ప్రాచీన కాలం నుంచే తమిళనాడులో కుడవోలై విధానం
- అది ప్రపంచానికి ఆదర్శం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు



## రసవత్తరంగా తమిళ రాజకీయాలు

- డీఎంకేలో చేరిన జయ నమ్మినబంటు పన్నీర్‌సెల్వం
- డీఎంకే ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో కండువా కప్పుకున్న పన్నీర్ సెల్వం
- రాజకీయ మనుగడ కోసం అధికార పార్టీ తీర్థం

# రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని, ఆయన టేబుల్ వద్దకు తీసుకొచ్చే శక్తి అమోఘమని ప్రశంసించారు. "క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ఒక మీటింగ్‌లో చంద్రబాబు అడిగినప్పుడు, స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ చదివినా నాకు దానిపై అవగాహన లేదు. నేను టేబుల్ కింద ఫోన్‌లో చాట్‌జీపీటీలో వెతుక్కోవాల్సి వచ్చింది. ఆయన ఆలోచనలను అందుకోవడం చాలా కష్టం" అని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు.



**లడ్డూ కల్తీపై క్షమాపణ.. కఠిన చర్యలు**

తిరుమల లడ్డూ ప్రసాదం అంశాన్ని లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. 2019-24 మధ్య లడ్డూ తయారీలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, రసాయనాలు వాడారని అంగీకరించారు. జగన్ హయాంలో జరిగిన ఈ అపచారానికి, రాష్ట్ర మంత్రిగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించారు. లడ్డూ ప్రసాదంతో భక్తులకు ఉన్న భావోద్వేగ బంధాన్ని గుర్తుచేశారు. ఈ కల్తీకి బాధ్యులైన వారిని, సిట్ నివేదిక ప్రకారం మాజీ టీటీడీ ఛైర్మన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయడానికి ఎవరైనా వెయ్యి సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో ప్రపంచ స్థాయి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సోషల్ మీడియా, జాతీయ అంశాలపై..**

చిన్నారులపై సోషల్ మీడియా ప్రభావం గురించి మాట్లాడుతూ, 11 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా దూరంగా ఉంచాలని, 16 ఏళ్లలోపు వారికి వయసుకు తగిన కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండాలని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. దీనిపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇక జాతీయ అంశాలపై స్పందిస్తూ, ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. తాము ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను స్వాగతించామే తప్ప, గత ప్రభుత్వాల మాదిరిగా అడ్డుకోలేదని స్పష్టం చేశారు. యూఎస్ ట్రేడ్ డీల్ గందరగోళ సమయంలో సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని ఆక్వా రైతులకు అండగా నిలిచామని, కొత్త మార్కెట్లను అన్వేషించామని తెలిపారు.

# మలుపులు తిరుగుతున్న కస్టోడియల్ టార్చర్

**గుంటూరు :** డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఏ6గా అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఏపీ పోలీసులు పట్నాకు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తీసుకురావడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. బిహార్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు వారెంట్, కేసు వివరాలు చెప్పకుండా సునీల్ నాయక్‌ను ఎలా అరెస్టు చేస్తారని బిహార్ హైకోర్టు ప్రశ్నించి..టాన్సిట్ వారెంట్ జారీకి నిరాకరించినట్లు చెబుతున్నారు.ఇక నిందితుడు సునీల్ నాయక్ అరెస్టు సమయంలో పట్నాలో హైడ్రామా చోటుచేసుకుందని కూడా తెలుస్తోంది. బిహార్‌లో ఐజీగా పనిచేస్తున్న సునీల్ నాయక్ గత ప్రభుత్వంలో డిప్యుటేషన్‌పై ఏపీలో పనిచేశారు. ఏపీ సీఐడీ డీఐజీగా ఆయన పనిచేసిన సమయంలో నాటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అరెస్టు జరిగింది. అప్పుడు రఘురామపై కస్టోడియల్ టార్చర్ జరిగినట్లు 2024లో కేసు నమోదైంది. ఆ కేసు బేస్‌గా అధికారులపై చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు పోలీస్ అధికారులు.సీఐడీ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై ఇప్పటికే సస్పెన్షన్ వేటు పడింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడంతో పాటు మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులో ఆయనపై అభియోగాలు ఉన్నాయి. 2020 నుంచి 2024 మధ్య పీవీ సునీల్ కుమార్ ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారనే ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు సునీల్‌కుమార్ సామాన్య ప్రజల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి, కస్టడీలో చిత్రహింసలకు పెట్టారని..పలువురు బాధితుల ఫిర్యాదుల ఆధారంగా..ఓ హైకోర్టు న్యాయవాది కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే సునీల్‌ను సస్పెండ్ చేసిన ఏపీ సర్కార్..రఘురామతో పాటు పలువురిని కస్టోడియల్ టార్చర్ పెట్టారన్న అలిగేషన్స్‌పై విచారణకు చేయిస్తుంది. సేమ్‌టైమ్ సునీల్ కుమార్‌పై అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ విచారణ కొనసాగు తోంది. రఘురామకృష్ణరాజును వేధించిన కేసు, అగ్రిగోల్డ్ కేసు ఫేస్ చేస్తుండటంతో ఆయన సస్పెన్షన్‌ను కంటిన్యూ కొనసాగిస్తూ వస్తోంది ప్రభుత్వం.

**విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్**

రఘురామ కృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో..ఆయనను విచారించినప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. పలుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్..విచారణకు ఏ మాత్రం సహకరించకపోవడంతో అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు చెప్పారు పోలీస్ అధికారులు. అప్పటి ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్‌పాల్ రెచ్చిపోయారని..రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెడుతూ లైవ్ వీడియో చూయించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో లేటెస్ట్‌గా సునీల్ నాయక్ అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. కోర్టు టాన్సిట్ వారెంట్ ఇస్తే కస్టడీలో సునీల్ నాయక్ చెప్పే వివరాల ఆధారంగా..సస్పెన్షన్‌లో ఉన్న మాజీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేయడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. తర్వాత విజయ్‌పాల్, సునీల్‌ను విచారించి ..రఘురామ కృష్ణరాజును టార్చర్ చేయాలని చెప్పిందెవరు.? ఎవరి ఆదేశాలతో ఆయనను చిత్రహింసలు పెట్టారనే దానిపై వివరాలు సేకరించే అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు టార్చర్ పెడుతున్నట్లు లైవ్ వీడియో ఎవరికి చూయించారనే దానిపై కూడా ఆరా తీసే చాన్స్ ఉందని చెబుతున్నారు. ఒకవేళ సునీల్ అరెస్ట్ అయితే మాత్రం ఈ వ్యవహారం అప్పటి ప్రభుత్వ పెద్దల వరకు వెళ్తుందన్న ప్రచారం జరుగుతోంది. ఇలా అప్పుడు విజయ్‌పాల్..ఇప్పుడు సునీల్ నాయక్..నెక్ట్స్ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ఆ తర్వాత ఎవరు తమ వంతు వస్తుందోనన్న టెన్షన్ కొనసాగుతోంది. అప్పుడు కీలకంగా పనిచేసిన అధికారులు కూడా ఎప్పుడు తమ మెడకు ఉచ్చు బిగుసుకోబోతోందోనని టెన్షన్ పడుతున్నారట. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి మరి.

# క్లైమాక్స్‌కు చేరిన ఎమ్మెల్సీల కథ

**విజయవాడ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తున్నట్లుంది. వైసీపీకి రాజీనామా చేసిన అయిదురుగు ఎమ్మెల్సీలకు శాసన మండలి చైర్మన్ మోషెన్ రాజు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఈ అయిదురుగు తమ సమక్షంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 25న విచారణకు హాజరు కావాలని జయ మంగళం వెంకటరమణకు నోటీసులు ఇస్తే 26న హాజరు కావాలని కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్ లకు నోటీసులు ఇచ్చారు. దీంతో రేపటి నుంచి రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీలను మోషేన్ రాజు విచారించనున్నారు. తమ రాజీనామాలకు గల కారణాలను మండలి ఛైర్మన్ కు వివరించనున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అయిదుగురు ఎమ్మెల్సీలు 2024 లో వరుసగా రాజీనామాలు చేశారు. అంతే కాదు పార్టీకి సైతం గుడ్ బై కొట్టారు. వీరిలో కొందరు టీడీపీలో చేరగా, జయమంగళ వెంకటరమణ జనసేనలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ పసుపు కండువా కప్పుకున్నారు. పోతుల సునీత బీజేపీలో చేరారు. గత కొన్ని నెలల నుంచి వీరి రాజీనామాలు అన్నీ చైర్మన్ వద్ద పెండింగులో ఉన్నాయి. తమ రాజీనామాలు ఆమోదించాలని వీరంతా కోరుతూ వచ్చారు. తమ రాజీనామాలను ఆమోదించాలని వారు మండలిలోనూ ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. జయ మంగళం వెంకట రమణ అయితే హైకోర్టుకు వెళ్లి తన రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించాలని కోరారు. దీనికి ర్టు కూడా వీరి విషయం చూడాలని తెలిపిందిఅయితే వీరిని విచారించేందుకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. మరి వీరు విచారణలో ఏమి చెబుతారో చూడాల్సి ఉంది. వీరు తాము మనస్ఫూర్తిగా రాజీనామాలు చేశామని ఎన్నో సార్లు మీడియా ముందు చెప్పారు. అయితే ఇటీవల జయమంగళం వెంకట రమణ అయితే జగన్ తనకు దేవుడు అన్నట్లుగా మాట్లాడారు. దాంతో అది సంచలనంగామారింది. జయమంగళ వెంకట రమణ



తన మనసు మార్చుకున్నారా లేదా అన్నది ఈ విచారణ సందర్భంగా తేలనుంది. అలాగే మరి కొందరి విషయమో కూటమిలో సరైన ఆదరణ లేదని అంటున్నారు. దాంతో వారు ఏమైనా ఆలోచిస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తోంది. వీరు ఛైర్మన్ ఎదుట తమ అభిప్రాయాన్ని ఎలా చెబుతారన్నది కూటమి నేతలకు కూడా కొంత టెన్షన్ గా ఉంది.మండలి చైర్మన్ ఎమ్మెల్సీలను విచారించి వారి రాజీనామాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా? అన్న దానిపై స్పష్టత రానుంది. అదే జరిగితే ఈ అయిదు సీట్లు ఖాళీ అవుతాయి. అపుడు వాటిలో ఎన్నికలు పెడితే తిరిగి కూటమికే ఆ సీట్లు వెళ్తాయి. ఈ విషయంలో ఇంత కాలం ఆగిన తరువాత ఇపుడు విచారణ అంటున్నారు అంటే వీరి విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నారా లేక విచారణ పేరిట సాగదీస్తారా? అన్న అనుమానాన్ని కూడా కూటమి నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉంది. దీంతో రాజీనామాలు త్వరగా ఆమోదిస్తే మండలిలోనూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వీలు లేకుండా చేసుకోవచ్చన్నది కూటమి నేతల అభిప్రాయంగా ఉంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## విజయవాడవాసులకు పండగే..

**కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు, 11 రూట్‌లలో పరుగులు**

**విజయవాడ :** ఏపీకి కేంద్రం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది.

## వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వ్యవసాయరంగ బడ్జెట్‌పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఉద్యాన పంటల్లో ప్రపంచంలోనే రాయలసీమను నెంబర్‌వన్‌గా చేస్తామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల దిగుబడుల్ని 400 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో వ్యవసాయరంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరక్కుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయంలో సాంకేతికత ఉపయోగించి రైతులను లాభాలబాట పట్టించడం, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత కల్పించడంతో పాటు డిమాండ్ ఆధారంగా పంటలు వేయడం, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్ధతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో రైతు భరోసా రూ.7500 మాత్రమే ఇచ్చారని, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.14 వేలకు పెంచిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి 14 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే

"వైఎస్సార్సీపీ హయాంలో సాగురంగంలో తీవ్రంగా నష్టపోయాం. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే. పంచ సూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధికి చర్యలు. డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహిస్తే పంటలకు మంచి ధర వస్తుంది. ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.13,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతులకు పంపిణీ చేస్తున్నాం. రైతు భరోసా పేరుతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మిగతా ప్రోత్సాహకాలు ఆపేసింది. ధాన్యం రైతులకు రూ.10 వేల కోట్లకు పైగా ఇచ్చాం. మేం వచ్చాక రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించాం. ఎక్కడా రైతుల ఆత్మహత్యలు జరగకుండా చర్యలు చేపట్టాం. రైతుల ఆత్మహత్యకు కారణాలు తెలుసుకుని సమస్య పరిష్కరిస్తున్నాం. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నాం. సాగురంగంలో ఏఐ, ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. 8 వేలకు పైగా గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. కౌలురైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసి నష్టపోతున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం. రైతులకు ఆధునిక పరికరాలను పరిచయం ప్రోత్సహిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్‌పై అధిక దృష్టి పెట్టాం. ప్రకృతి సేద్యాన్ని 50 లక్షల ఎకరాలకు విస్తరిస్తాం. రాయలసీమలో 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు అవుతోంది. దేశంలోనే అత్యధిక పండ్లు పండే ప్రాంతంగా రాయలసీమ ఉంది. రాయలసీమలో హార్టికల్చర్‌ను 40 లక్షల ఎకరాలకు పెంచుతాం. రాయలసీమ హార్టికల్చర్‌కు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. ఏలూరు దగ్గర అతిపెద్ద కోకో సిటీ వస్తుంది. ఏజెన్సీలో కాఫీ పంట విస్తీర్ణం పెరుగుతోంది. ఆక్వా ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం. అతిపెద్ద ఆక్వా కల్చర్ హబ్‌గా మన రాష్ట్రం తయారవుతుంది."

## రాష్ట్రానికి మరో కీలక కంపెనీ

-మొదటిపేజీ తరువాయి

ప్రొటీరియల్ ప్రకటించింది. మెట్ గ్లాస్ ఇండియా పేరుతో కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొటీరియల్ సంస్థ ప్రతినిధులు దిల్లీలో వెల్లడించారు. ఈ సంస్థ అల్లాయ్ రిబ్బన్‌ను ఉత్పత్తి చేయనుంది. తొలిదశలో సుమారు 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ ఏడాది 2026 అక్టోబర్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సంస్థ చైర్మన్ శాన్ స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్లాంట్?లో ఉపయోగించనున్నట్లు చెప్పారు. తొలిదశలో ఏడాదికి 30 వేల టన్నుల సామర్థ్యంతో ప్లాంట్ పని చేస్తుందని వివరించారు. ప్లాంట్‌లో పని చేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం ఇస్తామని, ఇందుకు పలువురిని ఎంపిక చేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

"శ్రీసిటీలో స్టీల్ కర్మాగారం ఏర్పాటు చేయనున్నాం. మెట్?గ్లాస్ ఇండియా పేరుతో ఏర్పాటు చేస్తాం. అధునాతన జపాన్ టెక్నాలజీని వాడనున్నాం. అల్లాయ్ రిబ్బన్?ను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. తొలిదశలో ప్లాంట్ ఏటా 30 వేల టన్నులు ఉత్పత్తి చేయనుంది. అక్టోబర్ నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తాం." - శాన్ స్టాక్, ప్రొటీరియల్ సంస్థ ఛైర్మన్

దాదాపు 200 వందల మందికి తొలి దశలోనే ఉద్యోగాలు కల్పించడంతో పాటుగా వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చిన అనంతరం ఉద్యోగాలు కల్పించనున్నారు. తొలిదశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ మరోసారి వేదిక కానుంది. మరోవైపు గత ఏడాది తిరుపతి జిల్లా శ్రీ సిటీలో డైకిన్ మూడో ప్లాంట్ నిర్మాణంతో ఏడాదికి 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేయనున్నామని డైకిన్ సంస్థ దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ కుటుంబరావు తెలిపారు. ఏపీలో ఇప్పటికే 2 ప్లాంట్లను ఏర్పాటు చేశారని, మూడోది ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో డైకిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. మూడో ప్లాంట్ నిర్మాణంలో భాగంగా రూ.2,500 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో యువతకు 5 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మూడు ప్లాంట్లతో కలిపి ఏటా 50 లక్షల ఏసీలను ఉత్పత్తి చేస్తామన్నారు. వీటిల్లో 15 నుంచి 20 లక్షల ఏసీలను విదేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణనిచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటామని చెప్పారు. కొత్తగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తడ చుట్టుపక్కల ఉన్న మహిళలకు తర్ఫీదు ఇచ్చి, ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్?లపై ఉన్న నమ్మకం, కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నామని నిమ్మగడ్డ కుటుంబరావు వెల్లడించారు.

## పవన్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తి

-మొదటిపేజీ తరువాయి




చేయడంతో కార్యాలయ ఆవరణలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం విజయవాడ నుంచి ఆటోలో వచ్చిన సదరు వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి ప్రవేశించాడు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌ఓ) గదిలోకి వెళ్లి సుమారు పావుగంట సేపు అక్కడే గడిపాడు. భద్రతా సిబ్బంది అతడిని ప్రశ్నించడంతో వాగ్వాదానికి దిగి, వారిని తోసివేశాడు. అనంతరం అక్కడే ఉన్న ఒక కర్రను తీసుకుని కాన్వాయ్‌లోని వాహనాల అద్దాలను పగులగొట్టాడు. వెంటనే అప్రమత్తమైన జనసేన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు సమాచారం అందించారు. నిందితుడిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. అయితే, విచారణ సమయంలో అతడు పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో, అతడికి మతిస్థిమితం సరిగా లేదేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన తెలిసిన వెంటనే గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిని స్వయంగా విచారించారు. కేవలం మానసిక స్థితి కారణంగానే దాడి చేశాడా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ కుట్ర దాగి ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే కార్యాలయం వద్ద డ్రోన్ సంచారం కలకలం రేపిన నేపథ్యంలో, తాజా ఘటనతో జనసేన శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఎర్రగుంట జయన్న కు ప్రజాసేవారత్న పురస్కారం

### సామాజిక సేవలకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం

### జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డు ల ప్రధానం




**గుంతకల్లు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి వారికి ప్రోత్సాహం అందించేందుకు అవార్డులు ఇవ్వడం అనేది అభినందనీయమని రైల్వే ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసుదన్ రావు తెలిపారు. గుంతకల్లు లో రైల్వే ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి యస్.హరిప్రసాద్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన పిల్లలు కు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లు, వాళ్ళ తల్లిదండ్రులు మరియు పాఠశాల అధ్యాప కులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులు గా సుజాత (ప్రభుత్వ వైద్యులు) వి.గంగరాజు (కవి, రచయిత, అధ్యక్షులు), హర్షాద్ పర్వేజ్ (ఎండి రేడీయాలజీ), జయన్న (యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్) మరియు చంద్ర శేఖర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సైన్స్ డే రోజున ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. వక్తలు హరి ప్రసాద్ యాదవ్ చేస్తున్న సామాజిక సేవలను కొనియా డారు.అదేవిధంగా నాటి నుంచి నేటి వరకు సైన్స్ లేనిదే మను గడ లేదు, మూఢ నమ్మకాలు వీడి అజ్ఞానాన్ని వీడి విజ్ఞానం వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా అనంతపురం జిల్లా కుందుర్పి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన టి.జయన్న గుంతకల్లు లో గత 20 సంవత్సరాలు గా యువ శక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు, గ్రామీణ నిరు ద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వాళ్ళ ను స్వయం ఉపాధి వైపు అడుగు లు వేయించడం జరుగుతు న్నది. అదేవిధంగా తన వంతు సహాయంగా పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేస్తూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేయడం, హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్న అనారోగ్య అభాగ్యుల కు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందిస్తూ ముందు కు వెళుతున్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో మరి యు హాస్టల్ చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూనే ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తూనే, తన శక్తి మేరకు ఆ హాస్టల్స్ కు అవసరమైనవి వితరణ చేస్తూ ఇలా ఎన్నో రకాలుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను జనవిజ్ఞాన స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ మరియు ముఖ్య అతిథులు ప్రజాసేవా రత్న అవార్డు తో శుక్రవారం గుంతకల్లు లో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా డాక్టర్ సుజాత ను మరియు లిహర్షద్ పర్వీజ్ (రేడియాలజీ)లిని కూడా ప్రజాసేవ రత్న అవార్డు తో సత్కరించింది అభినందనలు తెలిపారు.జయన్న అపర కుభేరుడు కాదు,లక్ష రూపాయలు జీతం వచ్చే ఉద్యోగం అసలు లేదు, ఇతరులకు సేవ చేయడానికి ఆస్తులు అంతస్తులు అక్కర్లేదు స్పందించే గుణం ఉంటే చాలు అందరికీ హృదయ స్పందన ఉంటుంది కానీ కొంతమందికి మాత్రమే స్పందించే హృదయం ఉంటుందని నిరూపిస్తున్నారు. అతడే నిత్య కృషీవలుడు మన జయన్న.సొంత లాభం కొంత మానుకుని సేవయే దైవం గా ప్రేమను పంచుతూ తోటి వారికి ఎలా సహాయప డాలో చేసి చూపిస్తున్నారు. విద్యార్థులకు తన ప్రేరణాత్మ కమైన ప్రసంగాలతో తన దైన శైలిలో రాణిస్తున్న సామాజిక వైద్యుడు,కష్టించు శ్రామికుడు, నిస్వార్థ ప్రేమికుడు,త్యాగాలకు వెనుతిరగని గొప్ప బుద్ధి,పేద విద్యార్థులకు తోడ్పాటు అందిస్తూ రోగ పీడితులకు సహాయం చేస్తూ పునర్జన్మని స్తున్న ఆప్తుడు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన నిగర్వి ఉన్నత విలువలు నేర్పిన తాను చదువుకున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల లకు తన వంతు సహాయంగా అవస రాలు తీరుస్తూ ముందుకు వెళుతున్నారు.

**ఇది గుర్తింపు కాదు బాధ్యత:** జయన్న మానవ సేవే మాధవ సేవ అని పెద్దలు అన్నారు.ఎంత సంపాదించిన అందులో కొంత సమాజానికి వినియోగిస్తే సార్థకత ఉంటుందని , సమాజంలో ఎందరో అభాగ్యులు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని వాళ్ళ కు చేతనైన సహాయం అందిస్తే కొంతైనా మేలు చేసినవారు అవుతారని పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందన్నారు.ఎదిగిన వాళ్ళు ఎదిగినట్లు ఎవరికి అందనంత ఎత్తులో ఉన్నారు, కొంతమంది ఎదిగినా మూలాల ను మర్చిపోతున్నారు, అలాకా కుండా అందరూ ఆర్థిక సహా యం చేయాల్సిన అవసరం లేదు.నేటితరం పిల్లలు కు మనం ఎదిగిన తీరు,మన ఎలా విజయం సాధించామో, మన పోరాటపటిమ ఎలా సాగిందో నేటి తరం పిల్లలకు వివరిస్తే వాళ్ళు కూడా స్ఫూర్తి గా తీసుకుని ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయి కి చేరుకుంటారని మరియు నేటి యువత సమాజ సేవ ను సామాజిక బాధ్యత గా తీసుకు ని ముందుకు వెళ్ళాలని జయన్న తెలిపారు.నా సామా జిక సేవా కార్యక్రమాల్లో నా వెన్నంటే ఉంటూనే నన్ను ప్రోత్సాహిస్తున్న నా కుటుంబ సభ్యులు(నా సతీమణి దుర్గా) మరియు మిత్రులు, శ్రేయోభి లాషులు, పాత్రికేయ సోదరు లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాబలం సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### ప్రజాబలం సంఘం గుంతకల్ కన్వీనర్ రోషన్



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** నిస్వార్థ సేవయే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాబలం సంఘం సామాజిక బాధ్యతలో మరో మైలు రాయిని అధిగమించింది. ప్రముఖ వైద్య సంస్థ విశ్వనాథ పాలీ క్లినిక్ (గుత్తి) సౌజన్యంతో అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం గుత్తి వెంకటాపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం అత్యంత విజయవంతమైంది. ఆరోగ్యమే మహాభాగ్యం – ఇంటి చెంతకే వైద్యం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఆర్థిక స్థోమత లేక, సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను తమ గ్రామానికి ప్రజల ముంగిటకే చేర్చడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ శిబిరానికి వచ్చిన వందలాది మంది గ్రామస్థులకు నిపుణులైన వైద్యులచే ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. గుత్తిలోని ప్రముఖ వైద్య సంస్థ విశ్వనాథ పాలీ క్లినిక్ వారు అత్యాధునిక వైద్య పరికరాలతో, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు మెరుగైన సేవల ందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మరియు ప్రజాబలం సంఘం కన్వీనర్లు రోషన్, పామిడీ లక్ష్మి, ధనలక్ష్మి, సుకన్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోనుగంటి చైతన్య అరెస్టును తీవ్రంగా ఖండించిన వైసిపి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి



**ప్రజా జ్యోతి న్యూస్ ఫిబ్రవరి 27 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:** –వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంచి చైతన్య గారిని అక్రమంగా అరెస్ట్ తీవ్రంగా ఖండించిన విద్యార్థి భాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డిరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కాపు నాయకుడు అంబటి రాంబాబు గారిని ఇంటికి పరామర్శించేందుకు వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్లిన కారణంగా పానుగంటి చైతన్య గారిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపాలన్న కుట్రలో భాగంగానే ఈరోజు పనుగంటి చైతన్య గారి ని అరెస్ట్ చేసి జైలు పంపడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని మీరు ఎంత అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపుగా పార్టీ బలోపే దానికి కృషి చేస్తారని హెచ్చరించారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు మెప్పుకోసం అత్యుత్సాహంతో అక్రమ అరెస్టులు చేసే రాబోయే కాలంలో చట్టం ముందుకు దోషులుగా నిలబడడానికి వస్తుందని మర్చిపోకూడదని హెచ్చరించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగనన్నను కలిసిన కొరకోడు గ్రామానికి చెందిన వైసిపి ప్రశాంత్ కుమార్



**ప్రజాజ్యోతి న్యూస్ ఫిబ్రవరి 27 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** ఉరవకొండ నియోజకవర్గం కోడేరు మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన ప్రశాంత్ కుమార్ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి భాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నటరాజు చెంతకు హార్మోనిస్ట్ డాక్టర్ నారాయణస్వామి



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం జిల్లా నార్పల మండలం బి.పప్పూరు గ్రామానికి చెందిన సీనియర్ హార్మోనిస్ట్ , జ్యోతిష్య పండితుడు, వాస్తు శాస్త్రజ్ఞులు, ఆధ్యాత్మిక గురువు పప్పూరు డాక్టర్ వీ. నారాయణస్వామి నిన్నటి రోజు తెల్లవారు జామున అనారోగ్యంతో బత్తలపల్లి =ఋ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన అ ంత్యక్రియలు కళాకారులు,ఆధ్యాత్మిక శిష్యులు, బంధుజన సందోహంతో ఈయన స్వగ్రా మైన బి.పప్పూరులో జరిగాయి. ఈయన ఢిల్లీ స్థాయిలో పప్పూరు పేరు నిలిపిన తబలా విద్వాన్ కీర్తిశేషులు జాలప్ప కుటుంబంలో నారాయణ స్వామి ఒకరు. ఆయన జిల్లాలో ఎంతోమంది రంగస్థల కళాకారులను, హరిదాసులను, సంగీత వాయిద్యకారులను తయారు చేశారు. అలాంటి గొప్ప కళాకారుడు లేని లోటు ఆ కుటుంబానికి,ఆ గ్రామానికి, కళా రం గానికి ఎవరూ ఆయన లేనిలోటు తీర్చలేరని, గ్రామస్తులు కీర్తించారు. తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అంజనప్ప , కళాభిషేకం డైరెక్టర్ పెద్దరికం సాయి తదితరులు నారాయణస్వామికి నివాళులు అర్పించి,వారి కుమారులను కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు.



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి. పిబ్రవరి =27( యస్ భాస్కర్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల మండల పరిధిలోని గ్రామాల్లో C S i పెన్సి కోస్తు ఓసన్న ఓరేబు తదితర సంఘాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఉపవాస పార్థనలు చెశారు అనంతరం మండలంలోని కంపమల్ల గ్రామంలో హరివరం పాస్టేట్ రెవ రెడ్ పాస్టర్ ప్రభాకర్ బాబుగారు ఏసు క్రీస్తూ యెక్క జీవితచరిత్ర వివరి ంచారు జనం చేసిన పాపాల విముక్తికి ఎసు క్రీస్తూ శిలువ ధారి అయ్యారని శిలువలో క్రీస్తూ పలికిన ఏడు మాటలను వివరించారు తలపై ముళ్ల కిరీటం భుజాన శిలువ బారం మొస్తు కొరడాదెబ్బలు బరించ్చాడు కాళ్లు చేతుల పై మొకులు దించిన రక్తం చిందిస్తు శిలువ పై పలికిన క్షమాపణ రక్షణ అప్యాయత అవేధన శ్రమ సంపూర్ణత సంతృప్తీ అన్నమాటలను విశ్లేచించారు నరులమైన మనము ప్రేమ కరుణ పంచుకోవడంలోనే జీవిత పరమార్థం దాగివుందన్నాడు ఆయన లోకానికి చాటి చెంప్పడానికే ఏసు శిలువ ఏసు కున్నారని వివరించారు అనంతరం ప్రభు మాలవేసుకున్న భక్తులైన ప్రతిమా శేఖర్ శ్రీరాముల కుక్కలయ్య ఉపవాస పార్థన భక్తులకు అన్నదాన ఏర్పాట్లు చేశారు ఈకార్యక్రమంలో ప్రసాద్ నాగేంద్ర ప్రభుదాస్ రాంపుల్లయ్య ఉపవాస భక్తులు తదితరులు పాల్గోన్నారు

## కంపు కొడుతున్న మురుగు కాలువలు.




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి. పిబ్రవరి =27 ( యస్.భాస్కర్ రిపోర్టర్ )** కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో మురుగుకాలవ్వలు అధ్వానంగా మారియి వ్యర్థాలు పేరుక పోయి దిగువకు మురుగు పారడంలేధ గ్రామంలోని ా జ కాలనీలో మురుగు కల్వల్లో చెత్త చెదారం పేరుకపోయి నీరు ప్రవహించక దుర్వాసన వెధజంల్లుతుంధ్ది కాలనీ వాసులు ధోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాలువల్లో మురుగు పేరుక పోయి మురుగునీరు రోడ్ల పైకి ప్రవహించే పరస్థితి నెలకొంది కాలువల్లో ప్రవహించక పోవడంతో దోమలు ఉత్పత్తి పెరిగి రోగాల బారిన పడుతున్నామని కాలనీ ప్రజలు అవేధన వ్యక్తం చేస్తున్నారు మురికి కాల్వలు వ్యర్థాలతోనిండి అధ్వాన్నంగా తయారైయ్యాయి గ్రామ పంచాయతీ సిబ్బంది కాల్వలను సక్రమంగా శుభ్రం చెయకపోవడంతో వ్యర్థాలు నిండి మురుగునీరు ప్రవహించడంలేదని కాలని వాసులు అవేధన చెందుతున్నారు అధికారులు తగు చర్యలు తీసుకొని వ్యర్థాలను తొలగించి మురుకినీరు ప్రవహించేల చడాలని కాలనీ వాసులు కోరుతూన్నారు కాల్వల్లో ఫాగింగ్ చెయక పోవడంతో దోమల ఉత్పత్తి పెరిగిందని కాలనీ వాసులు తెలిపారు

## బడ్జెట్ సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** మొన్న జరిగిన శాసనసభ బడ్జెట్ తో కూడిన సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక భగవత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ మెంబర్ కే జకరయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014–19 సంవత్సరంలో సోమశిల వెనుక జలాలను ఒక టీఎంసీని బద్వేల్ ప్రాంతానికి ఆనాడు ఎన్నికల ముందు ఆర్భాటంగా జీవో ఇచ్చి గత వైసిపి ప్రభుత్వం లో నిధులు విడుదల చేయలేదని గగ్గోలు పెట్టిన టిడిపి నేతలు నేడు వారి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటికే నాలుగు ఐదు క్యాబినెట్ సమావేశాలు జరిగినప్పటికీ ఒక రూపాయి నిధులు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు సోమశిల వెనుక జలాల జీవో కొరకు 100 కోట్ల నిధులు కేటాయిస్తే గోపవరము అట్లూరు బద్వేలు సస్యశ్యామలం అవుతుందని నీటి కొరత ఉండదని వారన్నారు సోమశిల వెనుక జలాలను బద్వేలు పెద్ద చెరువుకు రప్పించి మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయాలని అదేవిధంగా వెలుగొండ నుండి కలసపాడు రాచెరువుకు ఒక టీఎంసీ నీరును ఏర్పాటు చేసి మినీ రిజర్వాయర్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు బద్వేలు పెద్ద చెరువు కలసపాడు రాచెరువు మినీ రిజర్వాయర్గా తయారు చేయడం వలన బద్వేలు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని కరువు వలసలు ఆగిపోతాయని వారన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వానికి బద్వేలు నియోజకవర్గ రైతాంగం పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉన్న బద్వేలు పెద్ద చెరువు రాచెరువులకు టీఎంసీ నీళ్ళు కేటాయించి మినీ రిజర్వాయర్ గా తయారు చేయాలని ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో దొరుకుతున్న ఎదురు బంకమట్టిలతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గ ప్రజలు కలలుగంటున్న భాకరాపేట్ శీ గిద్దలూరు బద్వేల్ మీదుగా రైలు మార్గం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎంపీలు కృషి చేయాలని కోరారు అదేవిధంగా బద్వేల్ పట్టణానికి చుట్టూ నాలుగు మండలాలు ఉన్నాయని కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఎయిడెడ్ కళాశాలకే పరిమితమవుతున్నారని తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ యమ్ యల్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య ాxూా జిల్లా కన్వీనర్ బి అనిల్ కుమార్ సిపిఐ ఎంఎల్ బద్వేలు ఏరియా కమిటీ సభ్యులు కే బాబు, జయరామరాజు, గంటా మహబూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ, రవికుమార్, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఏమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి =27 (యస్. భాస్కర్ రిపోర్టర్ )** బనగానపల్లె నియోజక వర్గంలో బనగానపల్లె పట్టణం +వీ= ఫంక్షన్ హాల్ నందు ఆర్యవైశ్యలు అర్వపల్లి శ్రీనివాసులు (భవనం శ్రీను) కుమారుడు వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు అబిమానులు పాల్గోన్నారు

# నల్లకన్ను యొక్క జీవితచరిత్ర చెప్పిన మొధావులు .

## సింగారెడ్డి గారి రామనాథ్ రెడ్డి. సిపీఐ శివయ్య బనగానపల్లె




**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి =27 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** అధ్యక్షుడైన తరువాత నెల్సన్ మండేలా ఒకసారి హోటల్ కి వెళుతారు.అక్కడ ఒక సర్వర్ భయం భయంగా దూరంగా పోతుంటాడు. మండేలాతో పాటు ఉన్నా ఒక చిన్నారి అడుగుతుంది,అతను ఎందుకు భయపడుతున్నాడు అని?జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి జైల్లో ఉన్నప్పుడు ఈ సర్వర్ అక్కడ జైల్లో పనిచేసేవాడు,నా పట్ల అత్యంత క్రూరంగా ప్రవర్తించాడు, శారీరికంగా హింసించాడు, ఇప్పుడు నా అధికారానికి భయపడుతున్నాడు అని మండేలా చెప్తాడు.. ఈ కథ ఎక్కువ మందికి తెలిసిందే.కానీ మన చుట్టూ అలాంటి మండేలాలు ఉన్న విషయం పెద్దగా పట్టించుకోము..

75 ఏళ్ళ కిందటి సంగతి..స్వాతంత్రం వొచ్చిన తొలి రోజుల్లో ప్రభుత్వాన్ని కూల్చటానికి కుట్ర చేస్తున్నారని కమ్యూనిస్టుల మీద రాజద్రోహం కేసులు ఎక్కువగా పెట్టేవారు, జైల్లో హింస అతిసహజం.

గుబురు మీసాలున్న 23 ఏళ్ళ యువకుడు ఆర్.నల్లకన్ను సిద్ధాంతాల కోసం కట్టుకున్న పంచె భుజం మీద కండువాతో ఇంటి నుంచి బయటకొచ్చి కమ్యూనిస్ట్ పార్టీలో చేరాడు.చుట్టూ జరుగుతున్నా అన్యాయాల మీద గట్టి పోరాటం చేసాడు. 1948లో రాజద్రోహం కేసు పెట్టి జైల్లో వేశారు.. అక్కడ ఒక పోలీస్ నల్లకన్నును హింసించి సిగరెట్ తో తన మీసాలు కాల్చాడు.. హింసకు నిరసనగా అప్పటి నుంచి 101 ఏళ్ళ వయసులో నిన్న చనిపోయే వరకు ఆయన మళ్ళీ మీసాలు పెంచలేదు..

ఇప్పుడు నాయకులు అంటే ఎక్కువ సార్లు గెలిచిన వారు పెద్ద పెద్ద పదవులు పొందినవారే కానీ ,ఒక 20 ఏళ్ళ కిందటి వరకు వ్యక్తిత్వానికే గౌరవం.కమ్యూనిస్ట్ లీడర్లు గెలిచింది తక్కువ,అసలు ఎన్నికల్లో పోటీచేయని వాళ్లే ఎక్కువ. ఇప్పుడు ముఖ్యమంత్రులకే పెద్ద గౌరవం లేదు,ఒకసారి ఓడిపోతే గౌరవం కూడా తగ్గిపోతుంది.

నిన్న 25-ఫీవఎ-2026న తమిళనాడు మాజీ సిపిఐ కార్యదర్శి ఆర్.నల్లకన్ను చనిపోయారు,ఆయన వయస్సు 101 సంవత్సరాలు. నల్లకన్ను ఒకసారి ఎమ్మెల్యేగా మరోసారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు .కానీ పార్టీలకు అతీతంగా రాష్ట్రము మొత్తం సంతాపం ప్రకటించింది. సినిమావాళ్లు అందరూ ఆయన్ను చూడటానికి వెళ్లారు. ఆయనకు ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది , కానీ ఆయన చికిత్స కోసమో మరొక అవసరం కోసమో ప్రభుత్వాన్ని కానీ ,పార్టీని కానీ వాడుకోలేదు, చనిపోయింది కూడ ప్రభుత్వ జనరల్ హాస్పటల్లో..మీకు తెలిసి ఈమధ్య కాలంలో ఏ నాయకుడైన ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ అన్నా తీసుకున్నారా?

నల్లకన్ను జీవితం మొత్తం పోరాటమే,నదులను దోచుకునే ఇసుక మాఫియాల మీద పెద్ద పోరాటం చేసి ,కొత్త చట్టం వచ్చేలా చేశారు. ఒక కేసులో స్వయంగా ఆయనే వాదించారు. నల్లకన్నుకు 80 సంవత్సరాలు నిండిన సమయంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు ఫండ్స్ వేసుకొని కోటి రూపాయల మొత్తాన్ని ం ఒక కారును ఆయనకు గిఫ్ట్ గా ఇచ్చారు.. ఆయన మాత్రం ఒక్క రూపాయి కూడ తీసుకోకుండా మొత్తం పార్టీ సంక్షేమానికి ఇచ్చేసారు. 2022 లో తమిళనాడు ప్రభుత్వం నల్లకన్నుకు ఎ్ఘుస్త్రుఖఅయిశ్రీ ఖుఎఅఓష్ఘుతీ అని 20 లక్షల క్యాష్ అవార్డును కూడా ప్రకటించింది.నల్లకన్ను ఆ 20 లక్షలకు మరో 5000 కలిపి మొత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చేశారు .. ఇలాంటి నాయకుడు మనకు కనిపిస్తారా ?

2004 ఎన్నికల సమయంలో సిపిఎం కార్యదర్శి శంకరయ్య, సిపిఐ కార్యదర్శి నల్లకన్ను విస్తృతంగా ప్రచారం చేశారు, చెన్నైలో పనిచేయటం వలన వారి ప్రసంగం వినే అవకాశం వచ్చింది. శంకరయ్య కూడా 101 ఏళ్ళు జీవించారు,2023లో చనిపోయారు..

గత పదిరోజుల నుంచి తమిళనాడులో తిరుగుతున్నాను, అధికారం , పార్టీలకు సంబంధం లేకుండా కొందరు నాయకులకు ఇక్కడ గౌరవం ఉంది,వారిలో నల్లకన్ను ఒకరు. నల్లకన్ను లాంటి నేతలను గుర్తుపెట్టుకోవాలి..వ్యక్తిగత వ్యాపారాలు వ్యవహారాలు లేకుండా జీవితం మొత్తం సమాజానికి అంకితం చేసిన కామ్రేడ్ నల్లకన్నుకు నివాళి.. వీర వణక్కం వీర వణక్కం కామ్రేడ్ నల్లకన్ను.

# ఎమ్మెల్యే దృష్టికి వైద్య సమస్యలు



**కుక్కునురు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 27 :**మండలంలో మెరుగైన వైద్యం కోసం వేలేరుపాడు ,కుక్కునూరు మండలాలను కలిపి కుకునూరు కేంద్రంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని శుక్రవారం నాడు జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మంత్రి గోపాలకృష్ణ ఎమ్మెల్యే చిర్రి తో మాట్లాడుతూ,మండలంలో కనీస వైద్య పరీక్షలు లేవని,రోగులకు మౌలిక సదుపాయాలు కూడా లేవని,అలానే వైద్యులు కానీ,ఇతర వైద్య సిబ్బంది కానీ ఎవరు లేరని, ఏదైనా అత్యవసరమైతే తెలంగాణ ప్రాంతమైన భద్రాచలానికి సుమారు 50 కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలానే ఇటు జంగారెడ్డిగూడెం రావాలి అంటే 70 కిలోమీటర్లు ఉందని దీంతో రోగుల అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే కు వివరించారు.మాకు రవాణా సౌకర్యం కూడా అంతంత మాత్రమే అని అందుకు అనుగుణంగా మాకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు.దానికి అనుగుణంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందిస్తూ మీ సమస్యల పట్ల నాకు అవగాహన ఉందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ,సీనియర్ నాయకులు చల్లా కోటేశ్వరరావు,వార్డు మెంబర్ గాడిద వెంకటేశ్వర్లు,ఎస్టీ సెల్ తురసం నరసింహారావు పాల్గొన్నారు

## కుందూ నది వెంబడి కరకట్టలుగా ఉన్న బిల్కును అక్రమంగా తీసుకెళ్తున్న వారిని నేడు అడ్డుకుంటాం. సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఐక్యవేదిక




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =27 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** కోయిలకుంట్ల పట్టణంలోని స్థానిక కుందునది వెడల్పులో భాగంగా తీసిన బిల్కును ఇప్పటికే జే ఆర్ సి సంస్థ వారు నేషనల్ హైవేకు ఇష్ట రాజ్యాంగ వాడుకోవడం జరిగింది. దీనికి పర్మిషన్లు ఉన్నాయా లేవా అనేది కుందు నది పరివాహక గ్రామాల ప్రజలకు తెలియదు. ఇప్పటికే ఉన్న బిల్కు మొత్తాన్ని వాడుకోవడం జరిగింది. ప్రస్తుతం నది వెంబడి భీమునిపాడు గ్రామానికి సమీపంలో నదికి అడ్డంగా ఉన్న వరదలు రాకుండా కరకట్టలుగా ఉన్న వీటిని కూడా అక్రమంగా తీసుకెళ్లడం పూర్తి అన్యాయమని నేడు అనగా 28- 2- 2026 ఉదయం 10 గంటలకు సిపిఎం పార్టీ ఇతర ప్రజా సంఘాలుగా అడ్డుకుంటామని జూవీ సుధాకర్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అంగన్వాడి లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

### అంగన్వాడి వర్కర్ల అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్.





**ఫిబ్రవరి 27: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** రంపచోడవరం:రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ల యూనియన్ పోలవరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి నిర్మల, ఎస్,రాజేశ్వరి శుక్రవారం డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం మూడవ రోజు జిల్లా స్థాయి రిలే నిరాహార దీక్షలను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పోలవరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సున్నం, రాజేశ్వరి బి,నిర్మల శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా దీక్షల్ని ఉద్దేశించి వారు మాట్లాడారు .అంగన్వాడీ ల డిమాండ్స్ సాధనకోసం ఐటీడీఏ కార్యాలయం ఎదుట జిల్లా స్థాయి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఏళ్ల తరబడి చాలీసాలని వేతనాలతో అం గన్వాడి వర్కర్లు పనిచేస్తున్నారని,అధిక పని భారం వల్ల పూట గడవని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాల ప్రకారంగా నెలకు 26 వేల రూపాయలు కనీస వేత నంగా ఇవ్వాలని న్యాయస్థానాలు చెప్తున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా అమలు చేయడంలో విఫలమైతుందని అన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించా లని,డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై తొలిత ప్రాజెక్టు స్థాయి రిలే దీక్షలు సందర్భంగా అంగనవాడి బడులకు అంతరాయం కలగకుండా అంగన్వాడీ ఆయాలతో కలిసి విధులు నిర్వహిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరాహార దీక్షల సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తమ డిమాండ్ల సాధనకై మార్చి 2న విజయవాడలో తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి అంగన్వాడి లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. శుక్రవారం దీక్షలను నిమ్మరసం ఇచ్చి నాయకులు దీక్షలను విరమింపజేశారు.ఈ దీక్షల కు ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఐవి రమణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కారం, రామల క్ష్మి,వి.ఆర్. పురం, చింతూరు,రంపచోడవరం,మారేడిమిల్లి ప్రాజెక్టుల అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లార్తి దర్గాలను దర్శించుకున్న మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందు గౌడ్

### టీడీపీ సీనియర్ నాయకులు రాజేంద్ర ప్రసాద్



**హోళగుంద, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి న్యూస్** – రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవిందు గౌడ్ మరియు టీడీపీ సీనియర్ నాయకులు రాజేంద్ర ప్రసాద్ దర్శించుకుని, దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వమత సౌభ్రాతృత్వానికి ఈ దర్గాలు నిలయాలని కొనియాడారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు.స్థానిక టీడీపీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా - మన ఎన్డీయే ప్రభుత్వ నిబద్ధత - ఎమ్మెల్యే వరద




**ఫిబ్రవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గానికి సంబంధించిన 53 మంది లబ్ధిదారులకు 54.81 లక్షల రూపాయల 24 వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. అర్హతే ప్రామాణికంగా,కుల మతాలకు, రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ధ్యేయం. ఆపదలో ఉన్న వారికి అండగా కూటమి ప్రభుత్వం. కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉంటూ,వారికి భరోసా కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,తెదేపా పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుటుబుద్దీన్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున,మాజీ కౌన్సిలర్లు సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోనుగంటి చైతన్య అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు



**ప్రజా జ్యోతి న్యూస్ ఫిబ్రవరి 27 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:** -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంచి చైతన్య గారిని అక్రమంగా అరెస్ట్ తీవ్రంగా ఖండించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడురాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కాపు నాయకుడు అంబటి రాంబాబు గారిని ఇంటికి పరామర్శించేందుకు వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్లిన కారణంగా పానుగంటి చైతన్య గారిని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపాలన్న కుట్రలో భాగంగానే ఈరోజు పనుగంటి చైతన్య గారి ని అరెస్ట్ చేసి జైలు పంపడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని మీరు ఎంత అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపుగా పార్టీ బలోపే దానికి కృషి చేస్తారని హెచ్చరించారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు మెప్పుకోసం అత్యుత్సాహంతో అక్రమ అరెస్టులు చేసే రాబోయే కాలంలో చట్టం ముందుకు దోషులుగా నిలబడడానికి వస్తుందని మర్చిపోకూడదని హెచ్చరించారు.అలాగే కొంతమది అధికారులు టీడీపీ పార్టీ నేతలు కు తొత్తు గా మారి వైసీపీ నేతలు ను తీవ్రంగా వేధిస్తున్నారు అని మరియు వైసీపీ నాయకులు ఇబ్బంది పెట్టిన ఏ ఒక్క అధికారిని కు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

### మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





**కనిగిరి ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి :** బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు.కనిగిరి పట్టణంలోని ఎన్ జి ఒ హోమ్ లో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల జాతీయ ప్రచార ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా నల్సా ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి రూప శ్రీ నేతృత్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య వివాహల నిర్మూలనకు ఆషా స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ పై శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,న్యాయవాది నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధ చట్టం 2006 పై అవగాహన కలిగించారు.ఈ శిక్షణ శిబిరం ద్వారా బాల్య వివాహాలు అరికట్టడానికి అవగాహన కలిగించుకొని బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు.కనిగిరి సి.డి.పి.ఒ సరోజిని, సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ రమేష్ బాబు బాల్య వివాహాలన సమాజం పరంగా ఆరోగ్యపరంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరిస్తూ బాలికలను సంరక్షించడంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రక్షక వలయాల గురించి అవగాహన కలిగించారు.అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో పోలీస్ 100, మహిళా హెల్ప్ లైన్ 181, సమీకృత నెంబర్112, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ 15100 నంబర్లపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి,అంగన్వాడీ కార్యకర్తలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది,పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌జీఓ దినోత్సవం నిర్వహణ



**కనిగిరి ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి :** ప్రపంచ ఎన్‌జీఓ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ మరియు కె ఎస్ మ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి పట్టణం లో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలకు కట్టుబడి పనిచేస్తున్న సంస్థల సేవలను స్మరించుకున్నారు.సమాజ సేవలో నిమగ్నమైన ప్రభుత్వేతర సంస్థలను (ఎన్‌జీఓలు) గుర్తించడం, వారి కృషిని గౌరవించడం మరియు ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు.సమాజ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఎన్‌జీఓల పాత్ర అమూల్యమని సి డి పి ఒ సరోజినీ పేర్కొన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలు కూడా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగరాజు,అంగన్వాడీ కార్యకర్తలు,కె ఎస్ మ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## మనరేఖపల్లి పి.హెచ్.సి,లో!.రోగులసౌకర్యార్థం! ..మిని ఆర్.ఒ.ప్లాంట్ ఏర్పాటు!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** మనవరరామచంద్రాపురం,మండల కేంద్రం, మనరేఖ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,రోగులకు తాగునీటి సౌకర్యార్థం కల్పించేందుకు,ఆసుపత్రి నిర్వహణ నిధులు రూ.30,000/- వేలరూపాయల వేయడంతో మిని ఆర్.ఒ.ప్లాంట్ ఏర్పాటుచేశారు. శుక్రవారం సంభందిత నీటిశుద్ధి పరికరాన్ని,ఎం.పి.పి కారం.లక్ష్మి, అడిషనల్ డి.ఎండహెచ్.ఒ డాక్టర్ పుల్లయ్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం.పి.పి కారం లక్ష్మి,మాట్లాడుతూ,ఆసుపత్రిలో ఇన్నాళ్ళుగా తాగేందుకు శుద్ధినీరు అందుబాటులో లేకపోవటంతో, వైద్యచికిత్సలకోసం సుదూర గ్రామాలనుండి ఆసుపత్రికి వచ్చే రోగులు నా నా అవస్తలు పడ్డారన్నారు.నేటితో ఆసుపత్రికి వచ్చేరోగులతోపాటు,ఆసుపత్రి వైద్యాధికారులు,సిబ్బందికి తాగునీటిసమస్యతీరనుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని,పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి,ఎం.పి.టి.సి పూనెం ప్రదీఫ్ కుమార్,స్థానిక వైద్యాధికారి డాక్టర్ షేక్ నీలుఫర్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత,పి.హెచ్.ఎన్,భద్రకాళి, వైద్యఆరోగ్య సిబ్బంది కారం రత్తయ్య,సత్యనారాయణ,శ్రీను, ప్రియాంక,సుబ్బు,శాంతి ప్రియ, మీనా,వినుత,ఏసు, సి.పి.ఎం,పార్టీ నాయకులు కారం.సుందరయ్య, పంకు.సత్తిబాబు,గుండి పుడి.లక్ష్మణ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## వరరామచంద్రాపురం మండలంలో!..పంచాయతీ ప్రగతిపై సమీక్ష!.. సమస్యలపరిష్కారానికి కృషి!..

ఎం.పి.పి,కారం లక్ష్మి!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** వరరామచంద్రాపురం,మండలంలోని గ్రామపంచాయతీలఅభివృద్ధి, ప్రజాసమస్యలపరిష్కారమే లక్ష్యంగా!శుక్రవారం,రేఖపల్లిలోని ఎం.పి.డి.వో కార్యాలయ ఆవరణలో కీలకసమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఎం.పి.డి.ఓ, ఇమ్మానియల్, అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎం.పి.పి) కారం లక్ష్మి, పాల్గొనిపంచాయతీల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.?ఈ సమావేశం ప్రధానంగా మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులతో ముఖాముఖి నిర్వహించారు.ప్రతి గ్రామంలోనూ నెలకొన్న ప్రాథమిక అవసరాలపై ఎం.పి.పి,కారం లక్ష్మీ, సుదీర్ఘంగా చర్చించారు.వేసవి సమీపిస్తున్నతరుణంలో గ్రామాల్లో తాగునీటిసరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపించకుండా! చూడాలని,పాడైపోయిన వీధి దీపాలకు తక్షణమే మరమ్మతులు చేయించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీపనుల స్థితిగతులపై కార్యదర్శుల నుఅడిగితెలుసుకున్నారు.?కలెక్టర్ దృష్టికి సమస్యల నివేదిక?క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, నిధులకొరత కారణంగా ఆగిపోయినపనులను ఎం.పి.పి, ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ,మండల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, సాంకేతికకారణాలు లేదా నిధుల కొరతవల్ల నిలిచిపోయిన పనుల వివరాలను సేకరించామన్నారు. వీటిని తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని వివరించారు.ఏఒక్కగ్రామంలోనూ ప్రజలు ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం."మని చెప్పారు.అభివృద్ధి పనుల్లో జాప్యాన్నిసహించేదిలేదని,అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆమె కోరారు.ఈసమావేశంలో మండల స్థాయి అధికారులు,వివిధ పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల పక్షాన నిలుస్తాం

జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

ముంపు మండలాల సమస్యలపై రంపచోడవరం నియోజకవర్గంలోని

12 మండలాల జనసేన అధ్యక్షుల వినతి

ఆర్ అండ్ ఆర్,భూ ప్యాకేజీ అమలుకు విజ్ఞప్తి

రోడ్లు,డ్రైనేజీలు,ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి కోరిన నేతలు

**ఎటపాక, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను గురువారం రాజమండ్రిలోని ఆయన నివాసంలో రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన 12 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల వేదనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం ప్రాంతాలు పోలవరం ప్రాజెక్టు వెనక జలాల ప్రభావంతో ప్రతి ఏడాది ముంపునకు గురవుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. 41.5 కాంటూరు లెవల్ ప్రాతిపదికన కాకుండా ఎటపాక మండలాన్ని మొత్తంగా ఒకే యూనిట్‌గా పరిగణించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పునరావాస ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అర్హులైన నిర్వాసితులందరికీ భూ ప్యాకేజీ మంజూరు చేసి పెండింగ్ భూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.గ్రామాల్లో పాడైన అంతర్గత రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. గుండాల ఇసుక ర్యాంప్‌లో జరుగుతున్న అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ముంపు మండలాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని, ఈ అంశాలను జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కూడా విస్తృతంగా చర్చించారు. నేతల వినతిపై ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల తీవ్రతను గుర్తిస్తున్నానని, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎటపాక జనసేన అధ్య క్షులు మారాసు గంగాధర్‌తో పాటు రంపచోడవరం నియో జకవర్గం లోని 12 మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయ కులు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.







# అసంపూర్తిగా ఉన్నరోడ్లు!..

గిరిజనగ్రామాలప్రజల కష్టాలు!..

తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్!..

సి.పి.ఎం,పార్టీ!..

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** మండలంలోని గతతెలుగుదేశం ప్రభుత్వ హయాంలో (2017-18) ప్రారంభించి, నేటికీ అసంపూర్తిగా దర్శనమిస్తున్న రోడ్లపనులపై సి.పి.ఎం, పార్టీ జిల్లా నాయకులు సోయం చిన్న బాబు,తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ల ఉదాసీనతవల్ల ఏళ్లతరబడి గిరిజన గ్రామాల ప్రజలు నరకయాతనఅనుభవిస్తున్నారని ఆయన మండిపడ్డారు.నిధులు మంజూరై,పనులుప్రారంభమైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోయిన రెండు ప్రధాన రోడ్ల పరిస్థితిని ఆయన వివరించారు.ములకనపల్లిపంచాయతీ ఎఐ.టి.డి.ఏ, నిధులతో వీరపాపన్నకుంట,గ్రామం గొల్లగూడెం,గ్రామంలో ఉన్నరోడ్డు నిర్మాణం చేపట్టారు.అయితే, కేవలం"వెట్ మిక్స్"వేసి వదిలేయడంతో,ప్రస్తుతం ఆరోడ్డు గుంతలమ యంగామారి అధ్వాన్నంగా తయారైందని ఆరోపించారు. ప్రయాణానికి వీలు లేకుండా పోయిందని,మండిపడ్డారు. పెద్దమటపల్లి పంచాయతీలోని "బూరుగువాడ" పంచాయతీరాజ్ రోడ్డుపరిస్థితి కూడా ఇలాగేఉందని ఇక్కడ రోడ్డుకు కంకరవేసి వదిలేయడంతో వాహన దారులు,అత్యవసర సమయంలో గర్భిణులు,రోగులు ఆసుపత్రులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వంపై అధికారులపై పలు ప్రశ్నలుసంధించారు. ?నిధుల మళ్లింపుపై విచారణ!.. 2017-18లో మంజూరైన నిధులు ఏమయ్యాయి?పనులు ఎందుకు ఆగిపోయాయో ప్రభుత్వం సమాధానంచెప్పాలి.కేవలం కంకర రోడ్లపై ప్రయాణించడంవల్ల ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షాకాలంలో ఈగ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేసి,బి.టి.రోడ్ల పనులను పూర్తిచేయాలి.?"గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంటే కేవలంకాగితాల మీద ప్రకటనలు చేయడం కాదు, క్షేత్రస్థాయిలో రోడ్లువేసి ప్రజలకష్టాలుతీర్చడం. ఈ రోడ్లనువెంటనే పూర్తి చేయకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తక్షణమే సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి,సంబంధిత కాంట్రా క్టర్లపై చర్యలుతీసుకోవాలని మరియు నిలిచిపోయిన పనులను పటాటలెక్కించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.





## రీ సర్వే పూర్తయిన ఎన్నాళ్ళు వేచి చూడాలి....?

భూ రీ సర్వేలో అవకతవకలు..... రైతులకు తప్పని తిప్పలు

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

న్యాయం చేయాలంటూ రైతుల విజ్ఞప్తి





**హోళగుంద, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి న్యూస్** – గత ప్రభుత్వ హయాంలో 2023 వ సంవత్సరంలో మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో ప్రభుత్వం వారు భూములు రీ సర్వే చేసి ఉన్నారు. అయితే రీ సర్వే చేసిన రెవెన్యూ అధికారులు పూర్తిగా రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచ్చలవిడిగా సర్వే కొలతలు చేసి ,అవే కొలతలు నమోదు చేసి అనేక అవకతవకలకు పాల్పడినారని గజ్జహల్లి గ్రామ రైతులు,ప్రజలు శుక్రవారం ఆరోపించారు.రీ సర్వే నిర్వహించిన తర్వాత సర్వే పూర్తి కాకుండానే కొంతమంది సర్వే అధికారులు గ్రామం నందు మధ్య దళారులతో చేతులు కలిపి ఇష్టానుసారంగా రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు బ్యాంకు లోన్లు ఇతర ఆర్థిక సమస్యల కోసం, భూ కొనుగోలు, అమ్మకాలకు చేయాలనుకున్న ఇబ్బందులకు గురి అవుతున్నారు.ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ నందు పట్టాదారు పాస్ పుస్తకంలో మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. వాస్తవంగా రీ సర్వే నిర్వహించిన తర్వాత గ్రామ లెక్కల నందు ఎలాంటి మార్పులు చేర్పులు చేయరాదు. కానీ ఇక్కడ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా ఆన్లైన్లో మార్పులు చేర్పులు జరుపుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. అసలు రీ సర్వే నిర్వహించిన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు జరపరాదు అనే సూచనలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలను బేకతారు చేసి రైతులను నానా ఇబ్బందులు చేస్తున్నారని ప్రజలు వాపోయారు.అసలు గజ్జహల్లిలో రీ సర్వే పూర్తయిందా..? లేదా....? అనే సందిగ్ధం ప్రశ్నార్థకంగా మారిందని రైతులు రెవెన్యూ అధికారులను నిలదీశారు. ఆంధ్రరాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరగని అవినీతి ఇక్కడ మాత్రం కొంతమంది రీసర్వే కొరకు మండలాల నుండి వచ్చిన గ్రామ సర్వేయర్లు ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడుతున్నారని రైతులు విమర్శించారు.లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారే అనుమానం కలుగుతుందని ప్రజలు ఆందోళన చెందారు.కావున జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆదోని సబ్ కలెక్టర్, హోళగుంద తాసిల్దార్ చర్యలు తీసుకుని రీ సర్వే చేసిన రైతులకు న్యాయం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.రైతులు ముల్లా షకుర్, కురువ ఉసేని,మాయన్న,గాదిలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ విషయంపై మండల తహసీల్దారు నిజాముద్దీన్ ను వివరణ కోరగా రీ సర్వేలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి రైతులకు న్యాయం చేకూరుస్తామని తెలిపారు.

## విజయ సాధన హైస్కూల్ ముందు మితిమీరిన వేగం..విద్యార్థుల ప్రాణాలకు ముప్పు!

విజయ సాధన హైస్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

అధికారులకు వినతి పత్రం అందజేసిన పాఠశాల యాజమాన్యం







**కూనవరం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** కూనవరం లోని విజయ సాధన హైస్కూల్ ముందు ప్రధాన రహదారిపై వాహనాల వేగం విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది. నిత్యం వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణి స్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో వాహనాలు అత్యంత వేగంతో దూసుకువస్తుండటంతో చిన్నారులు బెంబేలెత్తి పోతున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో కొన్ని చిన్నపాటి ప్రమాదాలు కూడా చోటు చేసుకోవడంతో తల్లిదండ్రుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. పాఠశాల పని వేళల్లో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ముందు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు, స్కూల్ జోన్ బోర్డులు, మరియు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని పాఠశాల కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంఆర్ఓ, ఎంపీడీఓ మరియు కూనవరం సర్పంచ్ కి వినతి పత్రాలను అందజేశారు.విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు వాహనదారులు సహకరించాలని పాఠశాల యాజమాన్యం కోరింది. చిన్నారుల భవిష్యత్తును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, సంబంధిత శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గోపవరం మండలం స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఆవేదన

**గోపవరం ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** స్థానికులకు భూములు లేవు కబ్జాదారులకు ఎదురు లేదు వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండలం ప్రధాన కార్యదర్శి ఎస్ ఏ ఖాదర్ భాష ఆరోపణ గోపవరం మండలం బేతాయపల్లె పంచాయతీలోని సర్వే నెంబర్ లు 16 14 /2 సర్వేనెంబర్ 1991 సర్వేనెంబర్ 15 99/1 సర్వే నెంబర్ 16 13 /1 సర్వేనెంబర్ 16 0 3. ఇవే కాకుండా గోపవరం రెవిన్య పొలంలో అనేక వందలాది ఎకరాలు ప్రభుత్వ బంజరు భూములు ఉన్నవి అందులో పేదలకు పంచిన నా కూడా ఇంకా మిగులు భూమి ఎంతో ఉన్నది ఈ భూమిని నంతా భూమి బకాసురులు భూమి కబ్జాదారులు దొంగ దళారులు కలసి జల్లెడ పట్టి ఆక్రమించుకుంటున్నారని. హెచ్చరిక బోర్డులు ఉన్న లెక్కచేయకుండా ఆక్రమించుకుంటున్నారని తమ కబంధస్థాలలో తో కబ్జా చేస్తున్నారు . అయినా రెవెన్యూ వారు చూసి చూడనట్టు మిన్నకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ ఏ . ఖాదర్ బాషా ఆరోపించారు స్థానికులకు భూములు లేవు ఇంటి స్థలాలు లేవు కానీ. దొంగ దళారులకు మాత్రం ఎదురులేకుండా భూములు దోపిడీ చేస్తున్నారని. ఆక్రమణ భూముల్లో ప్లాట్లు వేసి సంబంధిత అధికారులతో కుమ్మక్కై ఇంటి ప్లాన్ అప్రూడింగ్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేసుకున్నారని. పన్నులు ఏ ఇంటి కూడా లేవని పన్నులు బకాయిలు లేకుండా పంచాయితీ ఎలా ఊపిరి పోసుకుంటుందని. దీన్నంతా నిర్వీర్యం చేసి తమ సొంత లాభాలకు పాల్పడుతున్నారని ఇక్కడ ఉన్నటువంటి భూమి ఒక్క ఎకరాకి కోటి రూపాయలు విలువ చెబుతున్నారని. కొనుగోలు చేసేందుకు బయట నుండి ఏమి సంబంధం లేని వారు కూడా రంగంలో ఉన్నారని పబ్లిక్ రోడ్డు మీద హెచ్చరిక బోర్డు సర్వేనెంబర్ 16 16 ఉన్న విచ్చలవిడిగా పనులు చేసుకుంటున్నారని పేద బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉన్నా వారి వారి నోటి వద్ద ఉన్న కూడును కాలరాస్తున్నారని ఇదంతా పెట్టుబడిదారులు దొంగ దళారులు భూ బకాసురులు కలసి ఉమ్మడిగా ఈ దుర్మార్గాలకు



పాల్పడుతున్నారని వారు తెలిపారు కావున సచివాలయం సిబ్బంది దీనిపై ఎంక్వయిరీలు విధించి ప్రభుత్వ ఆస్తులను కాపాడి అర్హులైన పేదలకు భూములు ఇవ్వాలని అలా కాకుండా చేస్తే జరగబోయే రోజుల్లో స్థానికులతో కలసి భూ పోరాటాలు చేసి పేదవాడికి దక్కేలా పోరాటాలు చేస్తామని ఇందులో ఏం జరిగినా ప్రభుత్వము సంబంధిత అధికారులు నష్టపరిహారాలను ఆ భారం అంతా చూసుకోవాల్సిన వస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో గోపవరం మండలం ప్రధాన భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గూడూరు పెంచలయ్య. కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు పాల్గొన్నారు.
స్థానికులకు భూములు భూములు లేవు కబ్జాదారులకు ఎదురు లేదు వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండలం ప్రధాన కార్యదర్శి ఎస్ ఏ ఖాదర్బాషా ఆరోపణ గోపవరం మండలం బేతాయపల్లె పంచాయతీలోని సర్వే నెంబర్ లు 16 14 బార్ టు సర్వేనెంబర్ 1991 సర్వేనెంబర్ 15 99 బార్ వన్ సర్వే నెంబర్ 16 13 బార్ వన్ సర్వేనెంబర్ 16 0 3 ఇవే కాకుండా గోపవరం రెవిన్య పొలంలో అనేక వందలాది ఎకరాలు ప్రభుత్వ బంజరు భూములు ఉన్నవి అందులో పేదలకు సరిపోవ భూమి ఎంతో ఉన్నది వీటినంతా భూమి బకాసురులు భూమి కబ్జాదారులు దొంగ దళారులు కలసి జల్లెడ పట్టి ఆక్రమించుకుంటున్నారని హెచ్చరిక బోర్డులు ఉన్న లెక్కచేయకుండా పెట్టుకుంటున్నారని తమ కవిందస్థాలలో తమ కబంధస్థాలలో పెట్టుకుంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ ఏ ఖాదర్బాషా ఆరోపించారు స్థానికులకు భూములు లేవు ఇంటి స్థలాలు లేవు మాత్రం దొంగ దొంగ దళారులకు మాత్రం ఎదురులేకుండా భూములు దోపిడీ చేస్తున్నారని ఆక్రమణ భూముల్లో ప్లాట్లు చేసి సంబంధిత అధికారులతో కుమ్మక్కై ఇంటి ప్లాన్ అప్రూడింగ్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేసుకున్నారని పన్నులు ఏ ఇంటి కూడా లేవని ఆ పనులు బకాయిలు లేకుండా పంచాయితీ ఎలా ఊపిరి పోసుకుంటుందని దీన్నంతా నిర్వీర్యం చేసి తమ సొంత లాభాలకు పాల్పడుతున్నారని ఇక్కడ ఉన్నటువంటి భూమి ఒక్క ఎకరాకి కోటి రూపాయలు విలువ చెబుతున్నారని కొనుగోలు చేసేందుకు బయట నుండి ఏమి సంబంధం లేని వారు కూడా రంగంలో ఉన్నారని పబ్లిక్ రోడ్డు మీద హెచ్చరిక బోర్డు సర్వేనెంబర్ 16 16 ఉన్న విచ్చలవిడిగా పనులు చేసుకుంటున్నారని పేద బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉన్నా వారి వారి నోటి వద్ద ఉన్న కూడును కాలరాస్తున్నారని ఇదంతా పెట్టుబడిదారులు దొంగ దళారులు భూ బకాసురులు కలసి ఉమ్మడిగా ఈ దుర్మార్గాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు కావున సచివాలయం సిబ్బంది దీనిపై ఎంక్వయిరీలు విధించి ప్రభుత్వ ఆస్తులను కాపాడి అర్హులైన పేదలకు భూములు ఇవ్వాలని అలా కాకుండా చేస్తే చేస్తే జరగబోయే రోజుల్లో స్థానికులతో కలసి భూ పోరాటాలు చేసి పేదవాడెక్కును పేదవాడికి దక్కేలా పోరాటాలు చేస్తామని ఇందులో ఇందులో ఏం జరిగినా ప్రభుత్వము సంబంధిత అధికారులు నష్టపరిహారాలను పోసుకోవాల్సిన ఎత్తిపోసుకోవాల్సి వస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో గోపవరం మండలం ప్రధాన భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గూడూరు పెంచలయ్య కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 నోటీసు బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలి

**: (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ**

**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు కావడం లేదని ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు బండిమేకల ఆదినారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు తప్పనిసరిగా ఉండాలి. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పి.ఐ.ఓ) ఎవరు, అప్పీల్ అధికారుడు ఎవరు, దరఖాస్తు ఎలా ఇవ్వాలి అనే వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి. కానీ అనేక కార్యాలయాల్లో ఈ బోర్డులు కనిపించడం లేదు. ప్రజలు ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది పారదర్శక పాలనకు విరుద్ధం అని ప్రశ్నించారు.సమాచార హక్కు చట్టం, 2005 లోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కార్యాలయ నిర్మాణం, అధికారుల విధులు, బడ్జెట్ వివరాలు, లబ్ధిదారుల జాబితాలు



వంటి సమాచారం బహిరంగంగా ఉండాలి. అయినప్పటికీ కొన్ని కార్యాలయాల్లో ఈ నిబంధనలు పాటించకపోవడం చట్ట విరుద్ధమని తెలిపారు.అదేవిధంగా సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కాలయాపన చేయడం, అసంబద్ధ సమాధానాలు ఇవ్వడం, తప్పుడు సమాచారం అందించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే సామాన్య పౌరుడు న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలి అని ప్రశ్నించారు.వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతూ కింది డిమాండ్లు చేశారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ నోటీస్ బోర్డు ఏర్పాటుచేయాలి. పి.ఐ.ఓ మరియు అప్పీల్ అధికారుల పూర్తి వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి.సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి.చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్టీఐ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు దాన్ని గౌరవించడం అధికారుల కర్తవ్యం. పారదర్శకత లేకపోతే ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాల అవగాహన కార్యక్రమాలు







**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై చైతన్యం చేసిన శక్తి బృందాలు**

**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం జిల్లాలోని శక్తి టీమ్స్ ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గాలు, దీజ కాలనీలు, ఎస్సీ--ఎస్టీ కాలనీలు, కార్మాగార ప్రాంతాలు, రిమోట్ ఏరియాలు, గ్రామ సచివాలయాలు, ఎమ్మార్వో కార్యాలయాల సమీప ప్రాంతాలు, సంతలు, జాతరలు వంటి ప్రజా సమూహ ప్రదేశాలలో అవగాహన చేశారు. పోక్సో చట్టం (POCSO Act) మరియు శిక్షలు,పని ప్రదేశాలలో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు,బాల్యవివాహాల దుష్పరిణామాలుపోక్సో చ ట్టం ప్రకారం 18 సంవత్స రాల లోపు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధించడం, వివాహం చేసుకుంటానని నమ్మించి తీసుకెళ్లడం వంటి నేరాలకు పాల్పడిన వారిపై గరిష్ఠంగా 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబ డుతుందని ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా తెలియజేశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పోలీస్ సేవలను విని యోగించుకునేందుకు: డయల్ 100 / 112, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 ల గురించి అవగాహన చేయడంతో పాటు శక్తి యాప్ (Shakthi App) డౌన్‌లోడ్ చేసి వినియోగించుకోవాలని ప్రజలకు పోలీసులు విజప్తి చేశారు.

# సీతాపురంలో వైభవంగా నగర సంకీర్తన

**ఏకాదశి సందర్భంగా భక్తి పారవశ్యంలో మునిగిన గ్రామస్తులు**

**ఎటపాక, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం టీపీవీడు పంచాయతీ పరిధిలోని సీతాపురం గ్రామంలో శుక్రవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామంలోని నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కేంద్రంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సమరసత సేవా ఫౌండేషన్ చింతూరు ఖండ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో





జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "జై శ్రీరామ్" నామస్మరణతో గ్రామం మారుమోగిపోయింది. భజన కీర్తనల మధ్య భక్తులు వీధి వీధినా సంకీర్తన చేస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచారకులు చిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ధర్మరక్షణకు, హిందూ ధర్మ ప్రచారానికి ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామంలోని వీధులు భక్తి రసంతో కళకళ లాడింది. గ్రామంలోని ధార్మిక జట్టు సభ్యులు, ఆలయ అర్చక స్వాములు వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ నగర సంకీర్తనలో సమరసత ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు ఏసుపాక వెంకటేశ్వర్లు,గ్రామ ధార్మిక జట్టు ప్రతినిధులు, ఆలయ అర్చకులు కంపటి చిన్న వెంకన్న స్వామి , మహిళా భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మద్దిరేవులలో వీధి లైట్లు పునరుద్ధరణ



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలో మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, జిఎంఆర్ కాలనీ, మార్లవాండ్లపల్లి, సోమలవాండ్లపల్లి, అప్పల రాజు గారి పల్లి, నెహ్రూ నగర్, రెడ్డివారిపల్లి, బిల్డింగ్ మాదిగ పల్లి, మాల పల్లి, ఎగవ మాదిగ పల్లి, దిగువ హరిజ నవాడ ,కొత్త హరిజనవాడలలో శుక్రవారం వీధిలైట్ల ను రిపేరు పనులు, కొత్త. లైట్లు వేయడం జరిగింది. గ్రామంలో వీధి లైట్లు ను సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సెక్రటరీ రజనీష్ రెడ్డి దగ్గరుండి వేయించడం జరిగింది కాలిపో యిన లైట్లు వెలగడం, కొత్త లైట్లు అన్ని బిగిం చడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అనంతపురం 3వ పట్టణ పోలీస్ స్టేషన్ లోని కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలకు రూ . 2 లక్షల ఆర్థిక సాయం అందజేత**



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం 3వ పట్టణ కానిస్టేబుల్ నసీరుద్దీన్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 2009 సంవత్సరంలో కానిస్టేబుల్ గా చేరారు. ప్రస్తుతం స్థానిక 3వ పట్టణ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. ఇతనికి హఠాత్తుగా గుండె నొప్పి వచ్చింది. గమనించి ఆసుపత్రికి తరలించే లోపు చనిపోయాడు. స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన నసీరుద్దీన్ మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో స్థానిక హెచ్చెల్సీ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగించారు. మృతుడికి భార్య సల్మా, కొడుకు , కూతురు ఉన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్, మరియు బ్యాచిమేట్స్, మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాల ఆహ్వానం

**2026--27 విద్యా సంవత్సరానికి ఎం.పి.సి, బయో--పి.సి, సి.ఇ.సి కోర్సులు మార్చి 4 చివరి తేదీ**

**జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా 140 సీట్లు**

**ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు తప్పనిసరి**



**గుడిబండ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ, ఎం.పి.సి, బయో--పి.సి, సి.ఇ.సి కోర్సులలో ప్రవేశం కోరుకునే విద్యార్థులు మార్చి 4, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా మొత్తం 140 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.వెబ్‌సైట్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బడుగు బలహీన వర్గాల గురుకుల విద్యాసంస్థల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు --- మ్జపబిసిడబ్ల్యుఆర్ఇఎస్.అప్సిఎఫ్ఎస్ఎస్.ఇన్

# క్రీడా మైదానాలు ఏర్పాటు కోరుతూవినతి పత్రం

**క్రీడా మైదానాలు ఏర్పాటు కోరుతూ అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దోన్నుదొరను కలిసి వినతి పత్రం అందజేసిన అనంతగిరి మండలతెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు డుంబరి శ్యామ్.**



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం పరిధిలో గల గిరిజనయువకులు క్రీడారంగంలో రాణించాలనె ఉద్దేశంతో యువ నాయకుడు శ్యామ్ క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తూ సహాయకచర్యలు చేపడుతూ ప్రోత్సహిస్తూవస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన అనంతగిరిలో గాని వివిధ పంచాయతీలలో గాని క్రీడా మైదానాలు లేకపోవడం వల్ల యువకులు క్రీడల్లో రాణించలేక క్రీడా ప్రతిభను ప్రదర్శించలేక సతమతమవుతున్నారని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు డుంబరి శ్యామ్ శుక్రవారం రోజు అనంతగిరిలో విలేకరులను కలిసి క్రీడాకారులను ప్రోత్సహించేభాగంలో అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దో న్నుదొర ను కలిసి క్రీడామైదానాలు మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందని యూత్ అధ్యక్షుడు శ్యామ్ తెలిపారు. గిరిజన యువకులను క్రీడా రంగాలలో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు ఎదగగలరని ఇందుకు కూటమి ప్రభుత్వం సహకారాలు అరకు నియోజకవర్గ నాయకుల అండదండలు ఉండాలని యువ నాయకుడు కోరారు.

# హోళగుందలో నేటికి కొనసాగుతున్న కర్ణాటక జానపద కార్యక్రమం

ప్రారంభమైన హోలీ సంబరాలు

ఆరు రోజుల పాటు హాస్య సన్నివేశాలతో అలరించనున్న చిన్నారులు,యువకులు



**హోళగుంద, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర సరిహద్దు మండలమైన హోళగుంద మండల కేంద్రంలో కర్ణాటక జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నేటికి కొనసాగుతున్నాయి.శుక్రవారం మండల కేంద్రంలో హెలీ సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయం ఈ రమణీయమైన కార్యక్రమం స్థానిక శ్రీ ఉరవకొండ మహస్వాముల మఠం నుంచి మేళతళాలతో,బిరప్ప డోళ్ళు,తప్పేట,సకల వాయిద్యాలతో పురవీధుల గుండా యువకులు మహిళల వేషధారణలో కుంభోత్సవాన్ని మోసుకొని ఊరేగింపుగా వెళ్ళారు.అనంతరం మఠం వద్ద చేరుకొని అక్కడ కామన్నకు బలిదానం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యంగా ఇక్కడి రైతన్నలు తమ పంటలు చేతికందిన తర్వాత ఇక్కడి ప్రజలు,యువకులు కలిసి కట్టుగా ఉత్సహంగా పాల్గొని ఆనందోత్సవాలతో ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ.ప్రతి రోజు ఒక్కొక్క రకమైన హాస్య సన్నివేశాలను వేసి ఆరు రోజుల పాటు ప్రదర్శించి ప్రజలను, చూపురులను సంతోషింప చేస్తారు.అలాగే సాయంత్రం కుటిద్దరే కుటమ్మ అనే వేషాన్ని వేసి అందరిని అలరించారు.ఆఖరి రోజు కామన్న దహనం ఇతర నాటక సన్నివేశాలతో ఏనుగు మీద కామన్నను ఊరేగించి,అర్ధరాత్రి కామ దహన కార్యక్రమం నిర్వహిస్తారు.చివరి రోజున మృత దేహం ఊరేగింపు, వివాహ వేడుకల ఊరేగింపు,రంగుచెల్లుట(వసంతోత్సవంతో) తో కార్యక్రమం ముగుస్తుందని భక్తులు తెలిపారు.

# పేద కుటుంబానికి అండగా ఉంటా...

వాకర్స్ యోగ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు గుర్రాల అమల



**అయినవిల్లి ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంకే జగన్నాధపురం లోని కొత్త కాలనీ దయవపు కోటేశ్వరరావు భార్య వెంకట్ లక్ష్మి అనారోగ్యంతో ఉందని శ్రీ సాయి సంజీవిని మహిళ వాకర్స్ యోగ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు గుర్రాల అమల ఈ విషయం తెలుసుకుని సహృదయాన్ని చాటుకున్నారు. అమల ఆధ్వర్యంలో బాధిత మహిళా కుటుంబానికి ఒక సంవత్సరం పాటు ప్రతినెల సరిపడా నిత్యవసర సరుకులు అందించడానికి ముందుకు వచ్చారు గొల్లపల్లి గోపి సహాయార్థం రెండవ నెల వితరణ చేసామని అమల తెలిపారు, భవిష్యత్తులో తమ సేవ కార్యక్రమాలు మరింతగా విస్తరిస్తామని అన్నారు కష్ట కాలంలో తమను ఆదుకున్న అమలకు భాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపింది, ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రచార కరపత్రాలు అందజేత ..





**చాగలమర్రి , ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్ );**
వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచు నిమిత్తం ప్రభుత్వ పాఠశాలల విశిష్టతలను తెలియజేస్తూ పి ఆర్ టి యు చాగలమర్రి మండల శాఖచే ముద్రించిన ప్రచార కర పత్రాలను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుకి అందించడం జరిగినది. ఇటువంటి కరపత్రాలను మండలంలోని పాఠశాలలకు పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శేష శైనా రెడ్డి, న్యామతుల్లా పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శులు మౌలాలి, ఆంజనేయ రెడ్డి, జిల్లా నాయకులు నారాయణ మూర్తి, భాష , రవి ప్రకాష్ రెడ్డి , దాదాపీర్ శివరామచంద్రన్ , మహేంద్ర , రామకృష్ణ , లక్ష్మయ్య , దస్తగిరి , రవి శంకర్ రెడ్డి , సురేష్ బాబు , తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి యువ నాయకులు హరి నారాయణ.



**రుద్రవరం ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైసిపి యువ నాయకులు టి లింగం దిన్నె హరి నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. కడప జిల్లాలోని పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి పార్టీ కార్యకలాపాల గురించి వివరించారు. ఆయన వెంట వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 27 :** పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న గిరిజన గ్రామాల్లో అభివృద్ధిని అటు పాలకులు ఇటు అధికారులు గాలికి వదిలేశారని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ.కృష్ణచైతన్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.కుక్కునూరు మండలంలోని గుండుగూడెంలో పూనం.వెంకట్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది.తొలుత పార్టీ జెండాను కృష్ణచైతన్య ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,పోలవరం ప్రాజెక్టు ముంపు సాకుతో గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గ్రామాల భివృద్ధి జరగకుండా అడ్డుకట్ట వేశారన్నారు.సమస్యలు గిరిజన గ్రామాల్లో తిష్ట వేయడంతో గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని వ్యక్తం చేశారు.కనీస వసతులను కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయిన ఆరోపించారు.వేసవి రాకముందే గ్రామాల్లో తాగునీరు సమస్య నెలకొందని,సమీప చెరువులు,బావులు,వాగుల్లో ఏర్పాటు చేసిన చెలిమల ద్వారా వచ్చే నీళ్లతోనే గిరిజనులు అవసరాలు తీర్చుకుంటున్నారని అన్నారు.దీంతో గిరిజనులు అనారోగ్యం బారినపడే అవకాశం ఉందని వాపోయారు.ముందుముందు రోజుల్లో దాహం కోసం గిరిజనులు అష్టకష్టాలు పడాల్సిన దుస్థితి ఉందని ఆయన తెలిపారు.గిరి జనులకు రహదారులు,విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలకు ఏ మాత్రం పట్టింపు లేదని విమర్శించారు.ప్రధానంగా గుండు గూడెంలో తాగునీటి సరఫరా చేసే ట్యాంకులకు విద్యుత్ సరఫరా లైన్లు లేకపోవడంతో అక్కడి గిరిజనులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అన్నారు. ఈ సమ స్యపై ఐటీడీఏ అధికారుల ఎదుట గిరిజనులు పలు మార్లు మొ ర పెట్టుకున్నా ఏ మాత్రం ఫలితం లేదని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించి గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పేరుకు పోయిన సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని కోరారు . లేని యెడల సీపీఐ అధ్యర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ చేపడతా మని కృష్ణచైతన్య హెచ్చరించారు.ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ ఇంచార్జి కారం. దారయ్య,కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య,ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల,సహాయ కార్యదర్శి కూర కుల.బాబూరావు, వరసా. పాపారావు,సోడే. నాగేష్, సోడం. దేవయ్య, మడకం. నవీన్,సోడే.రమేష్, కూరెం.లక్ష్మయ్య, సోడే. రాంబాబు, ఎర్రయ్య, కంటిపల్లి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# లాంఛనంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తాళ్లపూడి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలానికి సంబంధించి జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం తాడిపూడి గ్రామంలో పార్టీ నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం పార్టీని క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కృషిగా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగాప్రతి జన సైనికుడు పని చేయాలన్నారు.కార్యకర్తల భద్రత దృష్ట్యా పవన్ కళ్యాణ్ ఆలోచించి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు ఈ సభ్యత్వ తీసుకోవడం ద్వారా ప్రమాదానికి గురైతే ప్రమాద భీమావర్తిస్తుందన్నారు కావున ప్రతి జన సైనికుడు సభ్యత్వం తీసుకోవాలన్నారు ప్రతి గ్రామంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలుకుల పెద్దబ్బులు , సిద్దా రామకృష్ణ, కల్లూరి సుబ్రహ్మణ్యం, ఆటపాక శేఖర్,రాగు వీర్రాజు,తైలం పోసరావు,ఏసులంక తాతరావు,విత్తం నాని, చెవ్వూరి రాము, కాకర్ల సురేష్, సంగిడి రాము,పూలపల్లి బాలకృష్ణ, గోలి కుమార స్వామి,గెడ్డం భాస్కర్ రావు, సిద్ధంశెట్టి స్వామి, సాయిన సుబ్బారావు, యండపల్లి నాగేంద్ర జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ యువ నాయకుడు సిబి మంజునాథ్ రెడ్డి



**(అనంతపురం జిల్లా ప్రతినిధి తిరుపతి సురేష్) :** అనంతపురం జిల్లా గుత్తి మండలం వైస్ సర్పంచ్ తిరుపతి రంగస్వామి మరియు పెద్దక్క ఆహ్వానం మేరకు గుత్తి మండలం ధర్మపురం గ్రామంలో రవి సంధ్యారాణి వివాహ వేడుకకు హాజరై నూతన వధువు వరువులను ఆశీర్వదించిన గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్సీపి యువ నేత సీబీ మంజునాథ్ రెడ్డి, గుత్తి టౌన్ మండల మాజీ కన్వీనర్లు గోవర్ధన్ రెడ్డి, హుసేన్ పీరా, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ వరదరాజులు, మసీనేని రాజేంద్ర ప్రసాద్, రామాంజినేయులు, మురళి, రంగస్వామి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, శేఖర్, ఆది, రంగనాయకులు, పెద్దన్న, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్లో ఆల్ రౌండర్ ప్రతిభ చూపిన హేమంత్ నాయక్






**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ లో శిక్షణ తీసుకుంటున్న హేమంత్ నాయక్ కర్నూలులో జరుగుతున్నటువంటి కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న లీగ్ నాచురల్ హేమంత్ మొద టి ఇన్నింగ్ లో 16 ఓవర్లు బౌలింగ్ చేసి 32 పరు గులు ఇచ్చి ఐదు వికెట్లు తీసుకున్నాడు బ్యాటింగ్లో మొదటి ఇన్నింగ్ లో 44 పరుగులు సెకండ్ ఇన్నింగ్ లో 44 పరుగులు చేసి మ్యాచ్ ను డ్రా చేయడంలో కీలక పాత్ర వహిం చారు . మ్యాచ్ అనంతరం బెస్ట్ బౌలర్ అవార్డును హేమంత్ నాయక్ అందుకున్నాడు ఆళ్ల గడ్డ ఆర్ఆర్ అకాడమీ నిర్వాహకులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్విఎన్ హరి ప్రసాద్ రెడ్డి క్రీడాకారుని ప్రతిభను పుట్టించి భవిష్యత్తులో ఆళ్లగడ్డ నుండి ఉన్నత స్థాయిలో ఆడేందుకు మేము ఎప్పటికీ తోడ్పాటునందిస్తామని తెలుపుతూ కోచ్ డిపి సుబ్బరాయుడు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎర్రగుంట్ల పోలీసు తనిఖీల్లో రూ.2.52 కోట్లు పట్టివేత!



**ఫిబ్రవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను గురువారం సాయంత్రం వాహనాల తనిఖీల్లో పట్టుకున్న ఎర్రగుంట్ల పోలీసులు. ముద్దనూరు నుంచి ఎర్రగుంట్ల వైపు వస్తున్న కారును వాహనాల తనిఖీలు పట్టుకున్న పోలీసులు. కారులో చెక్ చేయగా 500 రూపాయల నోట్లు రూ. 2.52 కోట్ల నగదు. ప్రొద్దుటూరు కు చెందిన బంగారు వ్యాపారి మీరావలి గుమాస్తాలుగా గుర్తింపు. గుంతకల్లులో శంకర్ నారాయణ అనే వ్యక్తికి బంగారు నగలు ఇచ్చి డబ్బు తీసుకొస్తున్నామని వెల్లడి.ఐతే ఈ డబ్బుకు సంబంధించి ఎలాంటి బిల్లులు చూపలేదు. దీంతో డబ్బును సీజ్ చేసిన ఎర్రగుంట్ల పోలీసులు. డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయాన్ని విచారిస్తామన్న ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొత్తగా మంజూరైన 20 కొత్త స్పౌజ్ పెన్షన్లు

– మార్చి 2 న ఎమ్మెల్యే కూన రవికుమార్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం

– లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరు కావాలి

– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వృద్ధులు , వికలాంగులకు సామాజిక భద్రతగా పింఛన్లను అందిస్తుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవరావు అన్నారు. ఇందులో భాగంగా స్పౌజ్ కేటగిరి కింద భర్త చనిపోతే అతని భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు అయ్యేలా ఈ కేటగిరీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవతో పొందూరు మండలంలో 20 మందికి కొత్తగా స్పౌజ్ పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ పింఛన్లను సోమవారం నాడు ఎమ్మెల్యే రవికుమార్ క్యాంపు కార్యాలయంలో శనివారం అందించడం జరుగుతుందన్నారు.ఫించన్ మంజూరు అయిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# వివిధ దశలలో ఉన్న గృహాలు మార్చి నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలి

– ఏపీ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ ఆఫీసర్ & జనరల్ మేనేజర్ వెంకట రమణ



**దువ్వూరు,ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల పరిధిలోని రాజుపాలెం రెవిన్యూ గ్రామంలో హౌసింగ్ లేఔట్ ను ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ ఆఫీసర్ ఒ జనరల్ మేనేజర్ వెంకట రమణ శుక్రవారం సందర్శించారు. లేఔట్ లోని మౌలిక వసతుల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ లేఔట్ లో మొత్తం 233 గృహములు మంజూరు కాగా 113 గృహములు పూర్తి అయినవని,అసంపూర్తిగా వివిధ దశలలో ఉన్న 120 గృహములను మార్చి నెల చివరి నాటికి పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జిల్లా అధికారి రాజారత్నం,మైదుకూరు డి.ఇ.ఇ రమేశ్ బాబు మరియు దువ్వూరు మండలం హౌసింగ్ సిబ్బంది మరియు దువ్వూరు మండల తెలుగుదేశం నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బయ్య నాయుడు,నాయకులు శెట్టి నాగరాజు, తరిబోయిన రమేశ్, జెర్రి గురుప్రసాద్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ రత్నమ్మ మరియు లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- అభివృద్ధి వనరులను సమర్థవంతంగా వినియోగించాలి
- గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణా కార్యక్రమం
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు , గ్రామ పంచాయతీ సర్పంచులు ,డిజిటల్ సహాయకులతో గ్రామ అభివృద్ధి ప్రణాళిక2026 – 27 ప్ర ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు మాట్లాడుతూ జిపిడిపి ప్రాముఖ్యతను ,ఆవశ్యకతను వివరించారు. మండలంలో ఉన్న అన్ని పంచాయతీల్లో ఉన్న గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా గ్రామ సభల్లో అవసరాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి పారిశుద్ధ్య లోపాలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అభివృద్ధి వనరులను సమర్థవంతంగా వినియోగించాలని ,ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు పొందూరు సింహాచలం, దుంపల అప్పన్న, పంచాయతీ కార్యదర్శులు ,సర్పంచులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు

- ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి
- పాత తాలూక కేంద్రాలలో ధర్నా నిర్వహించిన ఏపీ టిఎఫ్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** డిమాండ్ల సాధనకై రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రం లోని అన్ని పాత తాలూకా కేంద్రాలలో ఏపిటిఎఫ్ సంఘ సభ్యులు ధర్మా నిర్వహించారు. ఇందులో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మండల ఏపిటిఎఫ్ అధికారులు ధర్నా చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల కు వినతి పత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు దండా సూరిబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ , ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తుందన్నారు. ఆర్థిక బకాయిలు విడుదల చేయడంలో కానీ , ఉద్యోగులకు సమయానుకూలంగా జరగాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంలో కానీ ప్రభుత్వం ఏ మాత్రం ఉద్యోగ పక్షం వహించడం లేదన్నారు.పెరుగుతున్న ధరలకు వేతనాలు గానీ , వేతన సవరణలు ,కరువు భత్యం మంజూరు చేయడం కానీ జరగడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచి మూడు నెలల గడుస్తున్నా ఉద్యోగుల సమస్య పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పెండింగ్ లో ఉన్న డి. ఏ లను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని , సి.పి.ఎస్ రద్దు చేసి , మెమో నెంబర్ 57 ను తక్షణం అమలు చేయాలన్నారు. 12 వ పి.ఆర్.సి కమీషన్ ను నియమించి , ఐ.ఆర్ ప్రకటించాలన్నారు. ఈ.హెచ్.ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పల తిరుమల రావు , జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ వై ఆదినారాయణ , జిల్లా జీవో కమిటీ మెంబర్ పి అప్పారావు , జిల్లా బాధ్యులు డి వీరయ్య , రిటైర్డ్ ఉపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్,పొందూరు ,జి సిగడాం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారావు , శ్రీనివాస రావు , రమేష్ ,వెంకట రమణ , సి.హెచ్.ఆర్ .కె రంగారావు , పాశపు సత్యారావు , అప్పన్న ,విజయ బాల , రోజా ,భాగ్యలక్ష్మీ , జవహర్ గుప్తా , కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలి

## కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు






**తాళ్లపూడి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి న్యూస్ :** స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ధర్మవరం నందు శుక్రవారం జరిగిన టాలెంట్ ఫెస్ట్ కార్యక్రమం ఉత్సాహభరితంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించారు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికగా ఈ వేడుక నిలిచింది. సైన్స్ డే సందర్భంగా ప్రతిభావంతులైన శాస్త్రీయ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం యాజమాన్యం వారిచే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయధ్వని పత్రికా సంపాదకులుపరసరాధాకృష్ణ , కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు , ప్రిన్సిపల్ పద్మ మరియు ఇన్చార్జ్ కలిపి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రంగాలలో తమ ప్రతిభనుచాటుకున్నారు. ఏకపాత్రాభినయం, శాస్త్రీయ నృత్యాలు, గణిత సూత్రాలు– వేగవంతమైన పరిష్కారాలు, అబాకస్ విజువలైజేషన్ మరియు స్పీడ్ క్యాలిక్యులేషన్స్ , సైన్స్ ఎగ్జిబిట్స్ – ప్రయోగాలు వివరణ , శాస్త్రవేత్తల ఆవిష్కరణ వివరాలు, సామాజిక మరియు రాజకీయ విశ్లేషణ, ఇంగ్లీష్ గ్రామర్ అండ్ స్పెల్ బి, తెలుగు పద్యాల వాచనం, ఆర్ట్ ప్రదర్శనలు, పిరియాడిక్ టేబుల్ వివరణ, కంప్యూటర్ షార్ట్ కట్స్ ప్రదర్శన, మొదలైన రంగాలలో విద్యార్థుల ప్రతిభను చూపి పలువురు హర్షం వ్యక్తం చేశారు.వీటితో పాటుగా ఆర్ట్ గ్యాలరీ మరియు పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి బలమని చిన్న వయస్సు నుండి సైన్స్ పై ఆసక్తి పెంచుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ప్రిన్సిపాల్ పద్మ విద్యార్థులను అభినందించారు

# 107 వైజ్ఞానిక ప్రాజెక్టుల విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం







**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** నేడు దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్లో కరస్పాండెంట్ సి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన 107 వైజ్ఞానిక ప్రాజెక్టుల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ప్రారంభించి విద్యార్థి బృందాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ లాంచ్ చేసిన విధానము మరియు అంతరిక్ష రంగంలో ప్రవేశించిన భారతీయ మొదటి మహిళ కల్పనా చావ్లా విద్యార్థి వేదేశాదరణ అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అపుస్మ అధ్యక్షుడు టి అమీర్ భాష మాట్లాడుతూ సైన్స్ అంటే తెలుసుకోవడం నేర్చుకోవడం తెలుపుతూ మానవ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ శాస్త్రజ్ఞుల కృషిని కొనియాడుతూ ఈ వైజ్ఞానిక సదస్సుల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందించి జ్ఞానవంతులై శాస్త్రవేత్తలై ఆళ్లగడ్డకు మంచి పేరు తీసుకొచ్చి గొప్పవారిగా విరజిల్లుతూ మన దేశాన్ని అభ్యున్నత స్థానంలో నిలపాలని సందేశం ఇచ్చారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు క్రీడలే కాకుండా సైన్స్ రంగంలో కూడా విద్యార్థులను తీర్చిదిద్ది మా పాఠశాల నుండి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు నేడు మన దేశం సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేట్ మేడం వరలక్ష్మి గారు మరియు సైన్స్ టీచర్లు కె.వి సునీల్ కుమార్ సుభాషిని రమణ చంద్రావతి వెంకటలక్ష్మి పాల్గొన్నారు అదేవిధంగా ఈ యొక్క వైజ్ఞానిక సదస్సుకు ఆళ్లగడ్డలోని వివిధ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు విచ్చేసి ప్రాజెక్టుల రూపకల్పనను తిలకించి విద్యార్థులను అభినందించడం జరిగింది.



**.కాత్రేనికోన ప్రజాజ్యోతి :** 28.02.2026 (శనివారం) ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు **దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) కార్యక్రమ వివరాలు:–** ఉదయం 08:45 గంటలకు ఐ. పోలవరం మండలం పరిధి కేశనకుర్రు గ్రామం నిర్వహించబడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ' కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తారు. అనంతరం అదే గ్రామంలో పీఏసీఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన' కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:00 గంటలకుఅమలాపురం లో కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంనిర్వహించబడుతున్న '3వ ప్రపంచ తెలుగు మహాసభలు' కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్లు
శాసనసభ్యుల కార్యాలయం
మురమళ్ళ

# మెడ పైనుండి జారిపడి వ్యక్తి మృతి



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం గేదెలంక గ్రామంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు మేడ పై నుండి జారిపడి మృతి చెందాడు. గేదెలంక గ్రామానికి చెందిన పితాని బాలకృష్ణ 51 తన అక్క గారి ఇంటి పై కడుతున్న పిట్టగోడకు ఇటుకల అందించేందుకు వెళ్లి అక్కడనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలకృష్ణకు భార్య బిందు మాధవి. ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై డి జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు.

# దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని మహాదేవపురం గ్రామంలోని ప్రధాన రహదారి

శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి కృషితో గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభం

సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**శిరివెళ్ళ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండలం లోని మహాదేవపురంలో ప్రధాన వీధి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి కృషితో ఆమె ఆదేశాలతో గ్రామంలో సిసి రోడ్ల పనులను ప్రారంభించినట్లు మహాదేవపురం గ్రామం టిడిపి ఇన్చార్జ్ పి. ఎ. సి. యస్. డైరెక్టర్ వి. మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మెయిన్ బజార్ వీధిలో సైడ్ కాలువలు లేక ఎండాకాలం లోకూడా వర్షాకాలాన్ని తలపించే విధంగా మురికి నీరు నిత్యం వీధిలో ప్రవహించేది ఈ విషయాన్ని శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి దృష్టికి తీసుకవెళ్లిన వెంటనే గ్రామానికి సి,సి రోడ్లను సైడ్ కాలువలను మంజూరు చేసినట్లు ఆయన తెలుపుతూ, సైడ్ కాలువలను, సి, సి రోడ్లను పి, ఆర్, డి,ఈ,వెంకట రెడ్డి గారు అదేవిధంగా పి,ఆర్, ఏ, ఈ, రవికుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ పర్యవేక్షణలో 15 లక్షల వ్యయంతో మహాదేవపురం గ్రామంలోని మెన్ బజార్ కాలనీ పనులను ప్రారంభించటం జరిగిందని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు పీర్ ఎడ్యుకేటర్ శిక్షణ కార్యక్రమం..




**చాగలమర్రి , ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి గ్రామం లోని జిల్లా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు అధ్వర్యంలో పీర్ ఎడ్యుకేటర్ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఇందులో బాగశీగా పీర్ ఎడ్యుకేటర్ యొక్క విది విధానాలు తెలియచేసారు.అలాగే తొందరలో రాబోవు హెచ్ పి వి టీకా యొక్క ఆవశ్యకతను మరియు దానిని తీసుకోవడము వల్ల జరిగే లాభాలను వివరించడశీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎం గార్లేట్ మరియు పుష్పలత, సరళ, లక్ష్మమ్మ, ముని పాల్గొనడం జరిగింది

# నూనె గింజల పంటల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం



**దువ్వూరు,ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని పెద్ద భాకర పేట గ్రామంలో ఏరువాక కేంద్రం కడప ఆధ్వర్యంలో శుక్రవారం షెడ్యూల్ క్యాస్ట్ ఉప ప్రణాళిక ప్రాజెక్టు కింద నూనె గింజల పంటల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియా గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు నూనె గింజల పంటలైన వేరుశెనగ, నువ్వులు, సూర్యకాంతి వంటి పంటల ఆర్థిక ప్రాధాన్యం, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించే అవకాశాలు, పోషక విలువలు మరియు మార్కెట్ అవకాశాలపై వివరించారు.అలాగే, ప్రస్తుత పరిస్థితుల్లో తైల విత్తనాల ఉత్పత్తి పెంపు ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా దేశీయంగా వంట నూనెలపై ఆధారపడకుండ స్వయం సమృద్ధి సాధించవచ్చని తెలియజేశారు.రైతులు నూనె గింజల సాగులో ఆధునిక పద్ధతులు, మెరుగైన విత్తనాల వినియోగం, సమగ్ర పురుగుమందుల నిర్వహణ మరియు నీటి సంరక్షణ పద్ధతులను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# 12వ పిఆర్సి ఇంకెప్పుడు ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ 30పర్సెంట్ ఇవ్వాలి

ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానం మధు మరియు అబ్బవరం హరిబాబు

**రాయచోటి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** రాయచోటి తాలూకా కేంద్రాల వద్ద ఈరోజు ధర్నా కార్యక్రమం ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానం మధు మరియు అబ్బవరం హరిబాబు ఉపాధ్యాయ మండల ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ బృందంవారు రాయచోటి నందు ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జానం మధుసూదన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల అపరిష్కృతంగానే ఉన్నాయి .ప్రభుత్వాలు మారిన మన సమస్యలు మారడం లేదు, ఐదు సంవత్సరాలకు ఒకసారి వేయవలసిన వేతన వ్యవస్థీకరణ (పిఆర్సి) కరువు సత్యం, ఎపిజిఎల్ఐ ,ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగ విరమణ అనంతరం రావలసిన సౌలభ్యాలు, సంపాదిత సెలవులు, సరెండర్ లీవులు ,ఏవి సకాలంలో చెల్లించడం లేదు .2023 జులై ఒకటో తేదీ నుండి 12వ పిఆర్సి అమల్లోకి రావాల్సి ఉంది, ఇంకా 11వ పిఆర్సి బకాయిలు చెల్లించలేదు, 12వ పిఆర్సి చైర్మన్ నియమించలేదు. నాలుగు డిఏ వాయిదాలు మంజూరు కావాలి, మరోవైపు ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ రాను రాను పతనమవుతున్నది. 117 జీవో రద్దు చేసి ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠశాల పెట్టడం ద్వారా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి 15000 చెల్లించడంవలన ప్రైవేట్ పాఠశాల వైపు మరలుతున్నారు. సమగ్ర శిక్ష ద్వారా ప్రైవేట్ పాఠశాల 25 శాతం పేద విద్యార్థులను చేర్చే కార్యక్రమాన్ని



అమలు చేస్తున్నారు. ఇవి ప్రభుత్వ పాఠశాల గుడ్డలు పెట్టు లాంటివి. వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న పాఠశాలలో సబ్జెక్టు టీచర్లకు కొరత ఉన్నప్పటికీ ,నెల ,నెల పదోన్నతులు నిలిపివేయడం వలన ఆ ఖాళీలు భర్తీ కావడం లేదు. సబ్జెక్టు టీచర్ పోస్టులు ఖాళీ అయిన వెంటనే భర్తీ చేయకపోతే నాణ్యతవైన విద్య ఎలా వస్తుంది అని ప్రశ్నించారు అన్నమయ్య జిల్లా ప్రధాన సెక్రటరీ అబ్బవరం హరిబాబు మాట్లాడుతూ టేట్టు( టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) నుండి మినహాయింపులపై పార్లమెంట్ ఉభయ సభలో మాట్లాడాలని కోరుతూ, పార్లమెంట్ సభ్యులకు మెమొరండం సమర్పణ ఫిబ్రవరి 23 నుండి 28 తేదీల మధ్య ఇవ్వాలని, రాష్ట్రస్థాయి విద్యారంగ ఆర్థిక సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పాత తాలూకా కేంద్రాల వద్ద ధర్నా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 26 తలపెట్టాము అని తెలియజేశారు. టెట్ నుండి మినహాయింపు కోరుతూ చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా 2026 మార్చి 10వ తేదీకి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాష్ట్ర పిలుపుమేరకు అందరూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా విరివిగా పాల్గొని ఉపాధ్యాయ సమస్యలు గల్లీ టు ఢిల్లీ వరకు తెలియజేయాలని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగపరంగా పిఎస్ హెచ్ఎం పోస్టు ఎస్ జి టి పదోన్నతులు భర్తీ చేయాలి . ఉపాధ్యాయ పోస్టులన ఏకో పదే పాఠశాలలో రెండవ పోస్ట్ మంజూరు చేయాలి. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు హెడ్మాస్టర్ పీడీ పోస్టులు మంజూరు చేయాలి అని తెలియజేశారు. ఆర్థిక సమస్యలపరంగా 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతిని 11వ పిఆర్సి బకాయిలను అందిస్తూ, సిపిఎస్ విధానాన్ని రద్దు మొదలగు కార్యక్రమంలో వెంటనే ప్రభుత్వం చేపట్టాలని తెలియజేశారు. నేడు జరుగుతున్న ఎంఈఓ ప్రమోషన్లలో ఎంఈఓ 12 జాబ్ చార్ట్ బాధ్యతలు సమానంగా ఉండాలని ,2025లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు జిహెచ్ఎస్ వర్తింపజేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలి మున్సిపల్ పాఠశాల ప్రవేశం మున్సిపల్ ఉపాధ్యాయులు గా నియమించాలి కేజీబీవీలో పనిచేస్తున్న వారికి ఎంటీఎస్ వర్తింప చేయాలి వారి రేగులరైజ్ చేయాలి, పిఎఫ్ లోన్ల ఫైనల్ పేమెంట్ ఏపీజీఎల్ఐ పేమెంట్లు చెల్లింపులు జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే చెల్లించాలి. జీవో ఎంఎస్ 3 పునరుద్ధించాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి పాల్గొన్న గిరిబాబు మహమ్మద్ అలీ మనోహర్ బీలు నాయక్ వెంకటసుబ్బయ్య, శంభు ప్రసాద పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ శారీ & లేడీస్ కార్నర్ ప్రారంభించిన ఎస్సై మధుసూదన




**శిరివెళ్ళ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఇమ్రానా కౌశల్ సారీ లేడీస్ కార్నర్ మరియు ఫ్యాన్సీ స్టోర్ ను ఎస్ఐ మధుసూదన శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సీనియర్ జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి టీవీ 49 రిపోర్టర్ రెహమాన్ ఖాన్ కుటుంబ సభ్యుల యొక్క ఫ్యాన్సీ సారీ లేడీస్ కార్నర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల వైసీపీ మాజీ కన్వీనర్ ఉల్లి సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాపార కేంద్రాల ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎస్ఐ మధుసూదన సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదనకు వైసీపీ మండల మాజీ కన్వీనర్ ఉలి సుబ్బరాయుడును పట్టు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు నూతన ప్రారంభోత్సవం సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు.

## ప్రపంచ ఎన్‌జీఓ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు ఐటిఐ ట్రైనర్ వసంతకుమారి



**ఫిబ్రవరి 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** శుక్రవారం నెల్లూరు పట్టణం లో ఈద్గా మిట్టలోని ఉచిత కుట్టు కేంద్రానికి ప్రపంచ ఎన్‌జీఓ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ప్రభుత్వ ఐటిఐ ట్రైనర్ వసంత కుమారి గారు. శుక్రవారం నెల్లూరు పట్టణం లో ఈద్గా మిట్టలోని ఈ ఉచిత కుట్టు కేంద్రంనికి విచ్చేసి ఆశీస్సులు తెపినారు .ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలకు కట్టుబడి పనిచేస్తున్న సంస్థల సేవలను స్మరించుకున్నారు. సమాజ సేవలో నిమగ్నమైన ప్రభుత్వేతర సంస్థలను (ఎన్‌జీఓలు) గుర్తించడం, వారి కృషిని గౌరవించడం మరియు ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని ఆల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజషన్ ప్రసిడెంట్ మొహమ్మద్. హాసన్ బేగ్ తెలిపారు.సమాజ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఎన్‌జీఓల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. ప్రజలు కూడా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆల్ హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజషన్ సభ్యులు వీ. లక్ష్మి శ్రీ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవలో నిష్కళంకతకు ప్రతీకగా నిలిచిన ఉపాధ్యాయుడు: కొప్పుల శ్రీనివాసరావు

విద్యా రంగంలో నాలుగు దశాబ్దాల ప్రస్థానం

గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సన్మానం



**ఎటపాక, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత విలువైనదని, అంకితభావంతో పనిచేస్తేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉపాధ్యా యుడిగా 42 ఏళ్ల సేవ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పాఠశాల సిబ్బంది ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 19 ఏళ్ల వయస్సులోనే ఇంటర్మీడియట్, టి.టి.సి అర్హతలతో 27-02-1984న రూ.398 జీతంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. 1985లో శాశ్వత నియామకం పొందిన అనంతరం చదువును కొనసాగిస్తూ విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి బి.ఎ., బి.ఎడ్., ఎం.ఎ. (రాజనీతి శాస్త్రం), ఎం.ఎ. (ఆంగ్లం), ఎం.ఎడ్. పట్టాలు సాధించారు. 18 సంవత్సరాలు ప్రాథమిక ఉపాధ్యాయుడిగా, 2002లో స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం)గా పదోన్నతి పొంది 23 సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో సేవలందించారు. అనంతరం గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులుగా ప్రమోషన్ పొందారు. జూన్ 2025 నుంచి గౌరీదేవిపేట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. సేవా కాలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఆయన, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌గా డిపెప్, ఎపెప్, రాజీవ్ విద్యా మిషన్, ఆర్ఎంఎస్ఏ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దినట్లు తెలిపారు. 42 ఏళ్ల సేవలో ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా విధులు నిర్వహించడం గర్వకారణమన్నారు. యువ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తూ, నూతన పద్ధతులతో బోధన కొనసాగించాలని ఆయన సూచించారు. అనంతరం సిబ్బంది శాలువాతో సన్మానించి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాపురం ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాశీభట్ల!



**ఫిబ్రవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం మండలం శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఈ కార్యక్రమానికి భక్తులు విరివిగా పాల్గొన్నారు. మోక్ష నారాయణ స్వామి ఉత్సవమూర్తులు ఉత్తర ద్వారం ద్వారా శుక్రవారం రోజున భక్తులు ఆలయంలో ప్రవేశించారు అంతేకాకుండ నిత్య కళ్యా నిర్వహించారు మోక్ష నారాయణ స్వామి పల్లకిలో ఊరేగించారు. అలాగే తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## గడ్డమణుగు మాజీ సర్పంచ్ హేమ నాయక్ కు మాతృవియోగం...!!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని గడ్డమణుగు మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర హేమానాయక్ మాతృమూర్తి హసిని (70) సంవత్సరాలు గురువారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు.ఆమె మరణం తో గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి. ఆమె మరణ వార్త తెలుసుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు శుక్రవారం మృతి దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగడా సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగానే హేమా నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి హసిని కి నలుగురు కుమారులు, కుమార్తులు కలరు.

## రైతులకు ఫార్మర్స్ మిషనరీ పంపిణీ

ఉప సర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి)** పంటపాలెం కేంద్రంగా ఉన్న ప్రైవేటు కర్మాగారం సహకారంతో కోళ్ల మిట్ట రైతులకు ఫార్మర్స్ మిషనరీ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. స్థానిక ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 15 మంది రైతులకు బ్రష్ కట్టర్ యంత్రాలు, 8 మంది రైతులకు పెట్రోల్ వాటర్ పంపు యంత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే విధంగా ఈ పరికరాలు ఉపయోగపడతాయని రైతులు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా కళ్యాణ రామస్వామి దేవస్థానం 35 వార్షికోత్సవం ముగింపు వేడుకలు.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో వెలసిన కళ్యాణ రామస్వామి ఆలయ 35వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం నాడు ఉదయాన్నే కళ్యాణ రామస్వామికి అర్చకుడు కేశవాచార్యులు పంచామృత అభిషేకం, ఆకు పూజ, అర్చనలు, తీర్థ ప్రసాదాలు స్వామివారికి అందజేయడం జరిగింది. తర్వాత వచ్చినటువంటి భక్తులు భజనలు నిర్వహించారు. తదానంతరం వచ్చినటువంటి భక్తులకు గ్రామస్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అన్నదాతలకు అడవి పందుల బెడద



**దువ్వూరు,ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి ) :** అన్నదాతల ను అడవి పందులు నట్టేటా ముంచుతున్నాయి.వేరుశనగ,మొక్కజొన్న, సజ్జ పంటలను నాశనం చేస్తుండడంతో రైతు బతుకు గాలిలో దీపంలా మారింది. మండల పరిధిలోని నీలాపురం గ్రామంలోని పలువురు రైతులకు సంబంధించిన మొక్కజొన్న పంటను అడవి పందులు నాశనం చేశాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం చేతికి వచ్చిన పంటలను కాపాడుకు నేందుకు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికంది అమ్ముకునే దాకా రైతులకు ఇబ్బందులే.సాగు చేసిన పంటలను రక్షించు కునేందుకు రైతులు ఎన్నో పాట్లు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి కోటి ఆశలతో సాగుకు శ్రీకారం చుట్టిన రైతన్నలకు అడవి పందుల రూపంలో బెడద తప్పడం లేదు.ఇప్పటికే పంటలను రక్షించుకునేందుకు చేల చుట్టూ చీరలతో రక్షణ వలయం ఏర్పాటు చేస్తున్నారు. కానీ వాటి నుంచి పంటలను రక్షించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్య ఎక్కువగా అటవీ సమీప ప్రాంత చేలల్లో అడవి పందుల బెడదతో పంటలకు నష్టం జరుగుతోంది.అటవీ ప్రాంత గ్రామాల పంట చేలల్లో అ డవి పందుల కారణంగా ఏటా పంటలకు నష్టం జరు గుతున్నా అటవీ శాఖ ఎలాంటి సాయం అందించడం లేదు. గత దశాబ్ద కాలంగా ఈ సమస్య అధికంగా ఉంది. అయితే అడవి పందుల బెడద కారణంగా పంటలకు నష్టం జరుగుతున్నా నష్టపరిహారం మాత్రం ఏమాత్రం అందడం లేదు.అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## రామాపురం క్షేత్రం లో ఉత్తర ద్వార దర్శనం



**ఫిబ్రవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైయస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం శ్రీరామాపురం పుణ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో శుక్రవారంనాడు ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తుల కు ప్రతిరోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తుంటారు అన్ని ఆలయాలలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12 సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత. శ్రీ మహావిష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్షమార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి..!

**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా.**



**ఫిబ్రవరి 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పారిశ్రామిక వనరులు పుష్కలంగా ఉన్న కడప జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి పరిశ్రమల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మొత్తం 18 శాఖలకు సంబంధించి 11,033 దరఖాస్తులు అందగా, వాటిలో ఇప్పటి వరకు 10,886 దరఖాస్తులకు అనుమతి ఇవ్వడం జరిగిందని, 10,836 దరఖాస్తులు పరిశీలనలో, 50 పరిశీలనకు సిద్ధంగా ఉన్నాయని, 88 దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించడం జరిగిందన్నారు. 59 దరఖాస్తులు పలు కారణాల వల్ల పెండింగ్ లో ఉంచడం జరిగిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ ప్రకారం జిల్లాలో మొత్తం రూ. 3,53,98,514 ల మేర నిధుల విడుదలకు అనుమతినివ్వడం జరిగిందన్నారు. ఇందులో ఐడిపి 2023-27 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 1,17,12,829 లు. ఐడిపి 2024-29 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 2,35,99,841 ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐడిపి 2020-23 పాలసీ ప్రకారం ఓబీసీ కేటగిరి క్రింద రూ. 85,844 లు, మేర నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. అంతకు ముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జిఎం చాంద్ బాషా సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సమావేశంలో సిక్కి డిసి డి. జ్ఞాన ప్రకాష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నారావు, ఎల్డిఎం జనార్దనం, సోషల్ వెల్ఫేర్, డిఆర్డీఏ, మెప్మా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బీమా...కార్యకర్తలకు ధీమా.

**జనసేన సభ్యత్వ నమోదులో నంద్యాల పార్లమెంటును రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం : కిలారి రోశయ్య**

**2029 ఎలక్షన్ల నాటికి ఆళ్ళగడ్డలో జనసేన పార్టీని బలోపేతం చేస్తాం : మైలేరి మల్లయ్య**

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ఉద్యమి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక మహోద్యమంలా ముందుకు తీసుకుని వెళ్లాలని జనసేన పార్టీ నంద్యాల పార్లమెంటు పరిశీలకులు, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య జనసేన నాయకులకు పిలుపునిచ్చారు. ఆళ్ళగడ్డ పట్టణంలోని ఆవుల భాస్కర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిన్నటి నుండి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని..కేవలం నిన్న ఒక్కరోజే లక్ష నూతన సభ్యత్వాలు నమోదు అయ్యాయని అన్నారు. అలాగే నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. తాను ఇన్చార్జిగా ఉన్న నంద్యాల పార్లమెంటు పరిధిలో స్థానిక నాయకులు, జనసైనికులు అందరి సహకారంతో నంద్యాలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని పార్టీ పరిశీలకులు కిలారి రోశయ్య పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాల మేరకే పనిచేయాలని సూచించారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ హై కమాండ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. సోదరి మైలేరి సురేఖకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్న జీవ విడుదలను స్థానిక మీూా డైరెక్టర్ల జాబితా ఇప్పటివరకు సీఎంఓ ఆఫీసుకు ఇవ్వకపోవడం పట్ల కిలారి రోశయ్య విస్మయం వ్యక్తం చేశారు. పార్టీ నీ నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని ఈ విషయాన్ని స్వయంగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లి కూటమి ప్రభుత్వం ద్వారానే త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ

జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య మాట్లాడుతూ.. 2014 నుండి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసి ఈ రోజు ఈ స్థాయిలో నిలబడడం జరిగిందని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ ఆశయ సాధనకు కట్టుబడి జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉద్యమి పార్టీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాబు హుస్సేన్, పశువుల నరేంద్ర యాదవ్, వెంకటసుబ్బయ్య, జమాల్ బాషా, కోటి, బ్రహ్మేంద్ర కుమార్, రాజారాం, తులసి, దేవా ఆంజనేయులు, బావికాడి గుర్రప్ప, కొండపేట వీరయ్య, మైలారు శ్రీరాములు, గాంతీ సుబ్బయ్య, తేజ రాయల్, దూదేకుల అబ్దుల్, జగదీష్ రాటాల ప్రసాద్, జాకీర్, లోకేష్ గౌడ్, సుబ్బారెడ్డి, పోల రమేష్, చైతన్య, నరేంద్ర గౌడ్, రమణాచారి, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, జింక వెంకటస్వామి, అంజి,అర్జిగారి నరసింహుడు, నల్లగట్ల బాలుడు, నీలి వెంకటేశ్వర్లు, రాందాసు, కోరే వేణు, వెంకటరాముడు, సుబ్బారావు, రామస్వామి, అర్జీ గారి శీను, మంగమ్మగారి ప్రసాద్, కేశవ తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ నిర్వాహకులు పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా వెంకన్న స్వామి కళ్యాణ మహోత్సవం.

**-- కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన తోట రవి,తోట గాంధీ,తోట వరుణ్,పాముల చంటి తదితరులు..**



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి అష్టమ వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు, జగపతి నగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నిత్యార్చన హోమం,బలిహరణ,సాయంత్రం స్వామి వారికి అర్చన,నిత్యహోమం వంటి పూజలు ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామివారికి అర్చన నిత్యహోమం,బలిహరణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం పాముల వీరబాబు శరణ్య దంపతులు,గంధ్రెడ్డి అప్పలమూర్తి గంగభవాని దంపతులు పీటలపై కూర్చుని శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షు డు తోట గాంధీ పాల్గొని స్వామివారిని దర్శించుకుని దీపాలంకరణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్,మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి,శరకణం భద్రం,మండల వైసీపీ ఉపాధ్యక్షులు పాముల చంటి,మళ్ల నాగు,నక్కా అప్పలరాజు,నైదాన బాబ్జి,పెంటకోట శ్రీరాములు,శరకణం తాతాజీ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,దాడి పెదబుజ్జి,శరకణం పెదకాపు,యల్లపు నానాజీ,శరకణం సంతోష్,పెంటకోట సాయి,బుద్ధ సాయి,ఆడారి శివనాగు,దాడి గోవిందు,యల్లపు లోవ తదితర భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు.

## బనగానపల్లె ఆర్డిఓ గారిని మర్యాధపూర్వంగా కలసిన బోధనం బాలనాగన్న



**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి = 27 (యస్.భాస్కర్ రిపోర్టర్) :** నంద్యాల జిల్లా బనగానపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి గారైన టువంటి నరేంద్ర నాథ్ రెడ్డి గారిని కలెక్టరేట్లో27 .2.2026న.మర్యాధ పూర్వంగా కలసిన బోధనం బాలనాగన్న గారు మీటింగ్ అనంతరం బనగానపల్లె ఆర్డిఓ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు మరియు కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామనివాసి అయినా భోధనం. బాల నాగన్న

## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ఎస్సీ,ఎస్టీలకు ఎంతో మేలు-డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

**--నిమ్మకాయల రంగనాగ్ తో కలిసి పథకాన్ని ప్రారంభించిన తుమ్మల బాబు**



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఎస్సీ,ఎస్టీలను నయవంచన చేసిన నమ్మకద్రోహి జగన్మోహన్రెడ్డి అని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మండిపడ్డారు.శుక్రవారం సామర్లకోట పట్టణం బ్రౌన్ పేట్ సెంటర్లో ఎస్సీ,ఎస్టీ వర్గీయులకు చెందిన గృహ విద్యుత్ వినియోగదారులకి ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ఉచిత సౌర విద్యుత్ అందించే సోలార్ కరెంటును టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాథ్ తో కలిసి ఆయన ఉచిత సోలార్ కరెంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ నెలకు 200 యూనిట్లు లోపు విద్యుత్ వాడేవారు ఈ పథకానికి అర్హులని, సొంత ఇల్లు ఉండి ఇంటిపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడానికి స్థలం ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం వారు ఇస్తున్న పూర్తి ఉచిత సోలార్ విద్యుత్తును వినియోగించుకోవాలని తెలియజేశారు.రెండు కిలో వాట్ల సోలార్ వ్యవస్థ ద్వారా నెలకు సుమారు 250 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని,తద్వారా ఆ ఇంటి మొత్తానికి విద్యుత్ సరఫరా ఉచితంగా అందుతుందని తెలియజేశారు.ఈ సోలార్ కరెంటు ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గి ఆర్థికంగా మరియు పర్యావరణనికి కూడా మేలు చేకూరుతుంది అని తెలియజేశారు.గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సోదరీ సోదరీమణులను మోసం చేసి వారికి ఎటువంటి వనరులు గాని పథకాలు గాని అందకుండా ఎస్సీ ఎస్టీ సంబంధించిన 27 పథకాలు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు.జగన్మోహన్రెడ్డి చేసిన అనాలోచితన నిర్ణయాలు వల్ల రాష్ట్రంలో ఉన్న వ్యవస్థలన్నీ చిన్న భిన్నం అయిపోయి తద్వారా రాష్ట్రం వెనుకబడిందని దాన్ని మళ్ళీ తిరిగి సరైన గాడిలోకి పెట్టే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు.కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సోదరులకు అనేక సబ్సిడీ పథకాలు అమల్లోకి తీసుకువచ్చారని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.అభివృద్ధి చేసిన వాళ్ళని చూసి మీ ఓటు వేయాలని జాలిపడి ఓటు వేయొద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్.ఈ.ప్రసాద్,ఈఈ ప్రభాకర్,సామర్లకోట మార్కెట్ కమిటీ చైర్మన్ అందుగుల మణికుమారి జార్జ్,పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్,గౌరవ అధ్యక్షులు ఆడవాళ్ళ కుమార్ స్వామి,కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పిట్టా జానకి రామారావు,తుమ్మల ప్రసాద్,మడగల శ్యామ్ కుమార్, ఎండి సప్పుల్ల,బలుసు వాసు, బొందల రామలక్ష్మి,గుడాల శంకర్,కూటమి నాయకులు పాల్గొన్నారు

## కన్నుల పండగగా వరబాపనమ్మ అమ్మవారి జాతరామహోత్సవాలు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 27 ::**గోకవరం మండల కేంద్రం గోకవరం గ్రామం కొత్తపల్లి రోడ్డులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరబాపనమ్మ అమ్మవారి మహోత్సవాలు 25 వ తేదీ బుధవారం ప్రారంభమయ్యాయి. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ మహోత్సవాలలో 25వ తేదీన మహాకుంభాభిషేకం, 26 న జాగరణ, భజన కార్యక్రమం మరియు 27 న దేవీ వైభవం ప్రవచనం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. 28 వ తేదీ శనివారం లోకకళ్యాణర్థం మరియు సర్వ భక్తజన సంరక్షణార్థం అమ్మవారికి ఐదుగురు దంపతులచే చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీవారు తెలియజేశారు. అంతే కాకుండా ఉదయం 10 గంటలకు అమ్మవారి చీరలు, లడ్డూ ప్రసాదం వేలం, 11 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో మహా అన్నసంతర్పణ నిర్వహించబడునని,ఈ సదవకాశాన్ని భక్తులు వినియోగించుకుని తీర్థదప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు.

## అనంతపురం దళితవాడ తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు**



**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపు రంగ్రామాల్లో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్నది.సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు అన్నారు, శుక్రవారం దళితవాడలోని మహిళలతో కలిసి కాళీ బిందెలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారానికి ఒక్కసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు గంటల తరబడి బిందెలతో క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉన్న బోరులో సక్రమంగా నీరు రాక, కరెంటు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల స్పందించిప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వపు ప్రాథమిక బాధ్యత.గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంద కృష్ణయ్య, నరేష్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడును కలసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.

**--పలు అభివృద్ధి పనులకు నిధులు కోరుతూ వినతి**



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడును ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుక్రవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్లో కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సుబ్బారెడ్డి సాగర్ మరమ్మత్తు పనులు,చంద్రబాబు సాగర్ కాలువ నిర్మాణ పనులు,ఏలేరు ఎడమ కాలువపై రెగ్యులేటర్ నిర్మాణంతో పాటు వై ఆర్ సి ప్రాజెక్ట్ లో సిబ్బంది కొరత తదితర పనులకు అనుమతులు,కావలసిన నిధులు మంజూరు చేయమని కోరుతూ వినతి పత్రం అందచేసారు.మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మీడియాకు తెలిపారు.

## వీరభద్రవరంలో వైభవంగా శ్రీ సీతారామ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు..**





**(టీ.నర్సాపురం / ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం, వీరభద్రవరం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ సీతారామ ఆంజనేయస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, సుజాత దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపనను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**వేద మంత్రోచ్చారణలు:**వేద పండితుల ఆధ్వర్యంలో చండీ హోమం శాంతి కళ్యాణం, మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.

**భక్తుల కోలాహలం:**

మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ వేడుకకు మండలంలోని వివిధ గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భక్తులందరి సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందని, స్వామివారి కృపాకటాక్షాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.

## అనంతపురం జిల్లాలో ప్రమాదం.. ఇద్దరి మృతి





**గుత్తి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** అనంతపురం జిల్లా గుత్తి మండలం టి. కొత్తపల్లి సమీపంలోని 63వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. బైకు, బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఈసురాళ్లపల్లికి చెందిన బెస్త రంగస్వామి, బెస్త పవన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గుత్తి పట్టణంలో పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు స్థానికులు చెప్తున్నారు రంగస్వామి మరియు పవన్ లు ఇద్దరు బావ బామ్మర్దులు అందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కుటుంబ సభ్యులు వినిపిస్తున్నారు .పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

...మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి హెచ్చరించారు. పట్టణంలోని పలు కిరాణా షాపుల్లో మున్సిపల్ కమిషనర్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తున్న గోకుల్ కిరాణా స్టోర్ నందు నిల్వ ఉంచిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను భారీ మొత్తం లో పట్టుకోవడం జరిగింది, గోకుల్ కిరాణా స్టోర్ యజమానికి 10,000/- రూపాయలను జరిమానా విధించి అనంతరం సీజ్ చేసిన ప్లాస్టిక్ మొత్తాన్ని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించ డం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్లాస్టిక్ అనే పెనుభూతం వెంటాడుతున్నది. దీన్ని అరిక ట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు సైతం కంకణం కట్టుకొని మరీ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా రూల్స్ విస్మరి స్తూ ప్లాస్టిక్ ను వాడేస్తున్నారు. దీన్ని కట్టడి చేసేందుకు పట్టణ ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వాడకుండా గుడ్డ సంచులను, పేపర్, జనపనార సంచులు ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. ఈ రైడ్ నందు మున్సిపల్ ఏఈ ప్రతాప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మరియు శానిటరీ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## నూతన రామాలయానికి విరాళాలు అందజేసిన గ్రామస్తులు







**( టీ. నర్సాపురం / ప్రజాజ్యోతి ) :** ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం, వీరభద్రవరం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.

**అలరించిన దాతల ఉదారత:** ఆలయ నిర్మాణానికి మరియు విగ్రహ ప్రతిష్టకు గ్రామస్తులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ ఉదారత చాటుకున్నారు.?

**గ్రామానికి చెందిన రాచగొర్ల రాంబాబు – లక్ష్మీకాంతం** దంపతులు సుమారు 72,000 రూపాయల విలువైన వెండి శతగోపురాన్ని స్వామివారికి కానుకగా సమర్పించారు.

**అలాగే, చింతపల్లి సిద్దిరాజు – భూలక్ష్మి** దంపతుల కుమారుడు ప్రసాద్, నూతన రామాలయ నిర్మాణానికి సుమారు ఒక లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందజేశార.

**వీరితో పాటు గ్రామానికి చెందిన స్వర్ణ వెంకట్రావు – ధనలక్ష్మి** దంపతులు కూడా ఆలయ నిర్మాణ నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.?ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామంలో ఇలాంటి పవిత్ర కార్యక్రమం జరగడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## తంబళ్లపల్లె నియోజకవర్గానికి రూ. 26.62 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పేద ప్రజల వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ. 26,62,815/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను శుక్రవారం మదనపల్లెలోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో పంపిణీ చేశారు. రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, 41 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్‌ఓసి (లఓసి) విధానాన్ని సరళీకృతం చేయడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సహాయం అందుతోందని పేర్కొన్నారు. కేవలం వైద్యమే కాకుండా, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి మరియు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ మరియు బూత్ ఇంచార్జులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## కసాపురం అంజన్న హుండీ కానుకల లెక్కింపు



**గుంతకల్లు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ కానుకల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం నిర్వహించారు. 29 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా రూ. 25,56,798/- లు మరియు 18 గ్రాముల 240 మిల్లి గ్రాముల బంగారం, వెండి 000-910-000, ఒక యూఎస్ఏ డాలర్స్ 3 ఎన్ఓ ఎస్ మరియు అన్నదానం హుండీ ద్వారా 92,260/- లు భక్తులు సమర్పించియున్నారు. ఈ ప్రక్రియను ఆలయ కార్యనిర్వాహణధికారి/ ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కే. సుగుణమ్మ, గుంతకల్లు సమూహ దేవాలయాల కార్యనిర్వహణాధికారి శ్రీ మఠం మల్లికార్జున, అసిస్టెం ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ. వెంకటేశ్వరుడు, సూపరింటెం డెంట్ లు వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఇతర ఆలయ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ వారు, పోలీసులు, గ్రామ ప్రజలు,శ్రీ వీరభద్ర సేవా సమితి బళ్లారి వారు, శ్రీ హనుమాన్ సేవాసమితి గుంతకల్ వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి విజ్ఞానం భవిష్యత్ కు ఆదర్శం

బాలాజీ హై స్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి





**జమ్మలమడుగు టౌన్ ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్) :** నేటి విద్యార్థుల విజ్ఞానం భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని బాలాజీ హైస్కూలు డైరెక్టర్ తెలిపారు. శుక్రవారం స్థానిక బాలాజీ హైస్కూల్ నందు డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి అధ్యక్షత న సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పై అవగాహన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. సమాజ వికాసానికి విద్యార్థులలో దాగిన ప్రతిభ దోహదపడాలన్నారు. దాదాపు ఒక స్కూల్ నుంచి 150 కి పైగా ఎక్స్ పర్ మెంట్స్ చేశారంటే సైన్స్ పై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉన్న మక్కువ అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరిలో సృజనాత్మక ఉంటుంది దానిని వెలికి తీయడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. పిల్లల్లో నైపుణ్యం ను అభివృద్ధి పరచడం ద్వారా వారి భవిష్యత్ కు వారే ఒక ప్రణాళికను ఈ విద్యార్థి దశ నుంచే వేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ రెడ్డి, హెడ్ మాస్టర్ సూర్య మిత్ర, ప్రిన్సిపాల్ శిరీష , ఉపాధ్యాయులు ప్రసాద్, సత్యానందం, భరత్, ఖాసీం,సంపూర్ణ, శభాన, ముని, పుల్లయ్య, బాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేగదూడల అందాల పోటీలు మరియు ఉచిత పశు వైద్య శిబిరం



**( టి. నర్సాపురం / ప్రజాజ్యోతి:** టి.నర్సాపురం మండలం తిరుపతిపాడు సాయంపాలెం గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం మరియు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఉద్దేశించి చింతలపూడి పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. లింగయ్య మాట్లాడుతూ పశువుల ఆరోగ్యమే పాడి రైతుల జీవనోపాధి కి తోడ్పడతాయని చెప్పారు అలాగే లింగ నిర్ధారిత వీర్యాన్ని ఉపయోగించడం వలన ఆడ లేగ దూడలు మాత్రమే పుడతాయని దాని ద్వారా లాభం చేకూరుతుంది అని తెలిపారు. ఆడ లేగదూడల అందాల పోటీలలో 25 లేగదూడలు పాల్గొన్నాయి వాటిలో నులకాని కోటేశ్వరరావు దూడకి మొదటి స్థానం, సింగంశెట్టి వెంకట రామారావు ఆడ లేగ దూడకు రెండవ స్థానం, దేరేపల్లి వీర్రాజు దూడకు మూడవ స్థానం వచ్చాయి. మిగిలిన లేగ దూడల యజమానులకు బహుమతులు అందజేశారు. సుమారు 25 పశువులకి గర్భ కోశ చికిత్సలు, 25 దూడలకి నట్టల నివారణ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పెరిబోయిన శ్రీను చవల అప్పలరాజు, నులకాని తరుణ్, సింగంశెట్టి పండు, ఈఓ జిల్లా పశు గణా వృద్ధి సంస్థ డి ఎం నాయక్, చింతలపూడి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. లింగయ్య, బొర్రంపాలెం పశువైద్యాధికారి డా. శ్రీపాద సాయిరాం, ఏం. గణేష్ (వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఎ శ్రీ. సర్)బొర్రంపాలెం లో పని చేస్తున్న పశువైద్య సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రాగులపాడు కాలువ పనులకు నిధులిచ్చి, రైతు కష్టాన్ని తీర్చేది మా కూటమి ప్రభుత్వమే

– గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** పట్టణం, స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర రైతు సంఘం ఆధ్వర్యంలో గత 8 రోజులుగా రాగులపాడు కాలువ ఏర్పాటుకు నిధులు ఇచ్చి సాగునీరు, తాగునీరు అందివ్వాలని సామూహిక దీక్షలు చేస్తున్న రైతులకు గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ జనసేన శ్రేణులతో కలిసి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ మా నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ గతంలో రైతు కష్టాన్ని తెలుసుకుని రాష్ట్రవ్యా ప్తంగా ఆత్మహత్య చేసుకున్న 30 వేల కౌలు రైతు కుటుంబా లకు నేనున్నాను అంటూ కౌలు రైతు భరోసా యాత్ర ద్వారా ఒక్కొక్క రైతు కుటుంబానికి 1లక్ష రూపాయలు చొప్పున తన సొంత నిధులను 30 కోట్ల రూపాయలను ఇచ్చి ఆదుకు న్న మహనీయుడు అని కొనియాడుతూ ఈరోజు ఆయన స్ఫూర్తితోనే అన్నం పెట్టే రైతన్నకు సంఘీభావం తెలపడానికి వచ్చామన్నారు. ముఖ్యంగా రైతు కష్టాన్ని తీర్చేది కూటమి ప్రభుత్వమే అని అందుకు ఉదాహరణే అతి తక్కువ వ్యవధిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి గతంలో కంటే ఎక్కువగా కృష్ణా జలాలు జిల్లాకు తీసుకు రావడమే అందుకు నిదర్శనమ ని. అలాగే చిత్తశుద్ధితో రాగుల పాడు కాలవ విషయమై గౌరవ గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం అసెం బ్లీలో తన గళాన్ని వినిపించా రు. మంగళగిరిలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అధ్యక్షతన ఆర్థిక మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలతో అంతపురం జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావే శంలో కూడా గుంతకల్లు ఎమ్మెల్యే రాగులపాడు కాలు వకి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. కావున అతి త్వరలో రైతుల యొక్క న్యాయపర మైన కోరికను తీర్చడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు మా జనసేన పార్టీ తరపున సహాయ, సహ కారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు గాజుల రఘు, కథల వీధి అంజి, సుంకర నాగరాజు మైనార్టీ నాయకుడు దాదు, అమర్, ధోని ముక్కల విజయ్, ముద్దలాపురం ప్రసాద్, ఫణి రాయల్, మంజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత - ఆరోగ్యానికి భద్రత



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలం నందిపల్లి లో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెందకుండా లార్వాను ఎలా అంతమొందించాలో, నరసింహారెడ్డి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యలు వివరించారు. దోమల వలన చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, బోదకాలు లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రత్యేకంగా కొళాయి పైపు లీకేజీ పై దృష్టి పెట్టమన్నారు. లీకేజీలు ఉన్నచోట పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిక పదిన తయారు చేయించి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, సిహెచ్ఓ జోష్ణ, ఏఎన్ఎం రాములమ్మ, వైద్య సిబ్బంది లో పాల్గొన్నారు.

## నాయకత్వంతో సేవా దృక్పథం అవసరం: కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అధికారులు నాయకత్వ లక్షణాలను అల వర్చుకుని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో దివ్యాంగులు, ఎస్టీల కోసం నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన ప్రజల విన తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు .వివిధ మండలాల నుంచి వచ్చిన అభ్యర్థులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి, వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఉండకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

ఈ సందర్భంగా జాతీయ వార్షిక ప్రణాళిక -- వృద్ధుల హక్కుల చట్టం పై అవగాహన కల్పించే కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో అధికారులు చురుకుగా పనిచేయాలని సూచించారు.పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేతిపంపులు, బోర్లు సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా సమకూర్చుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో టీం వర్క్ ద్వారా పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. మండల అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఇదే తరహాలో అన్ని మండలాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ బాపట్ల సేవా సేతు కార్యక్రమం ద్వారా ప్రజలకు సమగ్ర సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం మంచి స్పందన పొందుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు సువార్త, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేడంగిలో వైభవంగా జరిగిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఫిబ్రవరి 27.** పోడూరు మండలంలోని వేడంగిలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం లో శుక్రవారం రాత్రి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరి దేవి (పార్వతి) ల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వేదపండితులు కౌతరపు వెంకటేశ్వర్లు నేత్రుత్వంలో తమ్మన వెంకటరమణయ్య దంపతులు తమ్మన వెంకటనారాయణ దంపతులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించారు.స్వామివారి కళ్యాణోత్సవంలో పలువురు భక్తులు మహిళలు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయంనకువచ్చిన భక్తులు అందరికీ స్వామి వారి ప్రసాదం, స్వీట్స్ అందచేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రేఖపల్లి శ్రీనివాసరావు కార్య నిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు ట్రస్టుబోర్డు సభ్యులు గరిమెళ్ల వెంకటేశ్వర శర్మ, దూబా వెంకటేశ్వరరావు ఆసం సత్య శిరీష మణిచర్ల దుర్గాభవాని అర్చకులు కేవీపీ భీమేశ్వరరావు ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామ ప్రముఖులు, పెద్దలు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## కోరుకొండ గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి తీర్థం.

బారి రథోత్సవం, పాల్గొన్న ప్రముకులు.





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ ఫిబ్రవరి 27** ::27 ఫిబ్రవరి 2026 న జరిగిన రథోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది, ఈ ఉత్సవంలొ ప్రముకులు పాల్గొన్నారు.

**ఆలయ విశిష్ఠత మరియు విశేషాలు,**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కొరుకొండలో ఉన్న ఒక ప్రాచీన వైష్ణవ క్షేత్రం. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాలో, రాజమండ్రి నుండి సుమారు 20 కి.మీ దూరంలో ఉంది. ఈ ఆలయం స్వయంభూ (తానే స్వయంగా వెలిసిన) విగ్రహంతో ప్రసిద్ధి చెందింది. దాదాపు 700--800 సంవత్సరాల ప్రాచీన చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉంది.ఈ ఆలయంలో ప్రధాన దైవం సాత్విక నరసింహ స్వామి, శాంత స్వరూపంలో అమ్మవారు లక్ష్మీ దేవి సమేతంగా వెలసి ఉన్నారు. కొండపై ఉన్న స్వయంభూ విగ్రహం సుమారు 9 అంగుళాల ఎత్తు కలిగి ఉంటుంది. కొండపై ఉన్న ఆలయానికి చేరుకోవడానికి భక్తులు 615 మెట్లు ఎక్కాలి. “కొరుకొండ” అనే పేరు అర్థం “కోరికలు తీర్చే కొండ”. ఈ ఆలయం అందమైన శిల్ప సౌందర్యం మరియు శిలాశాసనాలు (సుమారు 1302 సంవత్సరం నాటివి) కలిగి ఉండటం విశేషం.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ డివైఈవో



**వేలేరుపాడు :27 ఫిబ్రవరి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** శుక్రవారం రోజున వేలేరుపాడులోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఐటీడిఏ డివైఈవో కే, రవి ప్రసన్న కుమార్ పాఠశాల ను సందర్శించి, విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం లో పాల్గొని వారి దగ్గర నుంచి సూచనలు తీసుకుని వారితో మాట్లాడమైన దన్నారు, పదవ తరగతి విద్యార్థులు తో పరిక్షల నేపథ్యంలో ఏ విధంగా చదవాలని,ఏ విధమైన జాగ్రత్తలు విద్యార్థులు తీసుకోవాలో తెలియజేసారు వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు తీరు, 9ష్త్ర ఎస్ ఏ 2, 10ష్త్ర గ్రాండ్ టెస్ట్ కోసం ఉపాధ్యాయులకు సూచనలు చేయడమైనదన్నారు జి ఎఫ్ ఎల్ ఎన్ అమలు పరీక్షించడమైనదని,ఉపాధ్య?యులందరితో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడమైనదన్నారు అనంతరం ఖ+దీఎ స్లిప్ టెస్ట్ పర్యవేక్షణ చేసి సంతృప్తి పడడం జరిగిందన్నారు, పాఠ శాల సిబ్బంది, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో మహిళల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి -- శక్తి యాప్‌పై అవగాహన



**బాపట్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మహిళల రక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన శక్తి బృందం కార్యక్రమాలు చీరాల సబ్ డివిజన్ పరిధిలో వేగంగా కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర మార్గదర్శకత్వంలో, డిఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో ఈ అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం శక్తి బృందం సిబ్బంది చీరాల పట్టణంలోని ప్రముఖ వస్త్ర దుకాణం నందిని సిల్క్స్ ను సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో సమావేశమై, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం ఎలా పొందవచ్చో ప్రదర్శన ఇచ్చారు. మొబైల్‌లోని ఒక క్లిక్ లేదా ఫోన్ షేక్ చేస్తే సమాచారం నేరుగా కంట్రోల్ రూమ్‌కు చేరుతుందని, వెంటనే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.పని ప్రదేశాల్లోనూ, బయట ప్రయాణ సమయంలోనూ అప్రమత్తంగా ఉండాలని, తమ భద్రత కోసం యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మహిళల ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మహిళా సిబ్బంది చురుకుగా పాల్గొని, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను అభినందించారు.

## రేపల్లె అదనపు బాధ్యతలు -- కలెక్టర్‌కు మొక్క అందజేత



**బాపట్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రేపల్లె ఆర్డీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం బాపట్ల ఆర్డీవో గ్లోరియా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం బదులుగా పచ్చని మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కను అందించడం ప్రత్యేకంగా నిలిచింది.జిల్లాలో పరిపాలనా కార్యక్రమాలు సమర్థంగా అమలు కావడానికి తాను కట్టుబడి ఉంటానని గ్లోరియా తెలిపారు. రెపల్లె డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆమెకు అభినందనలు తెలుపుతూ, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ప్రమాద బీమా ఆసరా

కుటుంబ సభ్యులను కలిసి కరపత్రాలు అందించిన గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుంద ని, ప్రమాద బీమా ఆసరా కుటుంబసభ్యులను కలిసి కరపత్రాలు అందించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి మండలం లోని కదిరిపల్లి గ్రామం చెందిన టిడిపి కార్యకర్త నరేష్ కీలక గతంలో 100 రూపాయలతో 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సభ్యత్వాన్ని తీసుకు న్నారు. గత సంవత్సరం ఆయ న ప్రమాదవశాత్తు మరణించ డంతో అతని కుమారుడు గిలక కదిరిప్ప ఖాతాలోకి ఐదు లక్షల రూపాయలు తెలుగు దేశం పార్టీ జమ చేసింది. అదే విధంగా అయ్యవారిపల్లి గ్రామా నికి చెందిన చిన్న నరసింహు లు నాయక్ కుటుంబ సభ్యు రాలు ఆయన భార్య ఎస్ దేవి ఖాతాలో ఐదు లక్షలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంద ని, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, యువనేత నారా లోకేష్ మీకు అందించిన ఐదు లక్షల రూపాయల ఈ సహాయాన్ని మీకు ఆర్థికంగా కొంచెం బలమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమణ చౌదరి, కదిరిపల్లి మరియు అయ్యవారిపల్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్.

ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు,

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, మరియు బోర్డు డైరెక్టర్లు



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** ఏపీ శాసనసభ, శాసన మండలి సభ్యులు కు రెండో విడత ఆట విడుపు పేరుతో నిర్వహించిన ఆటలు విజయవంతం అయ్యాయిమీడియా న కూడా ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరవేసినందుకు కృతజ్ఞతలు చెబుతున్నాం.క్రీడా రంగాన్ని ప్రోత్సహించేలా ప్రజాప్రతినిధులు ఆటలపోటీలకు కవరేజి ఇచ్చినందుకు ధన్యవాదాలుస్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మమ్మలను పిలిచి ఆలోచన చెప్పారు2025 కన్నా..ఈ యేడాది చాలా ఘనంగా ఆటల పోటీలు జరిగాయిమంత్రులు, ఎమ్మెల్యే లు ప్రొఫెషనల్ క్రీడాకారుల్లా ఆడారు.కబడ్డీ లో పలువరు గాయపడినా లెక్క చేయకుండా పాల్గొన్నారు.పరుగు పందెంలో బుచ్చయ్య చౌదరి వంటి వాళ్లు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం క్రీడలు అన్నాక గెలుపు, ఓటమిలు, దెబ్బలు సహజం ఈ క్రీడా పోటీలు తల్లిదండ్రులు కు, నేటి యువతకు ఒక స్ఫూర్తి గా నిలిచాయి.ముగ్గురు వైసిపి ఎమ్మెల్సీలు కుడా ఈ పోటీల్లో పాల్గొన్నారు.వైసిపి ఎమ్మెల్యే లు కూడా వచ్చి ఆడి ఉంటే బాగుండేది.జగన్మోహన్ రెడ్డి, ఆయన టీం కూడా వచ్చి ఆడి ఉంటే ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లేది.క్రీడలను ప్రోత్సహిస్తామని ప్రకటనలు చేయకుండా కూటమి సభ్యులు పాల్గొని అందరకీ ఆదర్శంగా నిలిచారు.ఇదే ఉత్తేజం తో వారి వారి నియోజక వర్గాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులు ను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు.ఈ యేడాది కూడా ప్రజాప్రతినిధులు అందరూ అద్భుతంగా ఆడారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ అయితే దాయాదుల పోరు ను మించి ఆసక్తి కలిగించింది.నాదెండ్ల మనోహర్ టీం, అచ్చెంనాయుడు టీంలు అద్భుతమైన ప్రదర్శన తో ఆకట్టుకున్నాయి.వరుసగా రెండేళ్ల నాదెండ్ల మనోహర్ టీం విజయం సాధించింది.సుభాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, సుందరపు విజయ్ కుమార్ లు ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచారు. మొత్తం 13 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తాం.డెబ్బై యేళ్ల వయసులో కామినేని శ్రీనివాసరావు కబడ్డి విజేత గా నిలిచారు.ఓవరాల్ గా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ లో రఘురామకృష్ణరాజు టీం గెలుపొందింది.క్యారమ్ లో మంత్రి సుభాష్ విజేత గా నిలిచారు.గద్దె రామ్మోహన్ వివిధ క్రీడాంశాల్లో మొదటి స్థానం సంపాదించారు.శాప్ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా పోటీలును అద్భుతంగా నిర్వహించాం.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన... ఎంపీపీ వేములకొండ తిరుపతమ్మ, ఎంపీడీవో బివి.రామకృష్ణ నాయక్..!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల ఎంపీపీ వేములకొండ తిరుపతమ్మ అలాగే జి.కొండూరు ఎంపీడీవో బివి రామకృష్ణ నాయక్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొడి చెత్త సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథం ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జి కొండూరు మండలంలోనీ 22 గ్రామ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలలో నిత్యం ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు స్వచ్ఛ రథమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండల ప్రజలు అందరూ సద్విని చేసుకోవాలని వారి పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, పనికిరాని పుస్తకాలు, తదితరవి స్వచ రథం నిర్వాహకులకు ఇవ్వటం వల్ల వారికి కావాల్సిన నిత్యవసర సరుకులను పొందవచ్చునని వారు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు లంక నాగేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్వర్ణ గ్రామముల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూలేశ్వరస్వామి, శ్రీ రాజేశ్వరస్వామి, శ్రీ కేశవస్వామి వారల కళ్యాణ



**పోడూరు( ప్రజాజ్యోతి), ఫిబ్రవరి– 27 :** శ్రీ మూలేశ్వరస్వామి, శ్రీ రాజేశ్వరస్వామి, శ్రీ కేశవ స్వామి వారల కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీ మూలేశ్వరస్వామి వారికి పోడూరి నాగరాజు–శ్రీమతి జయ దంపతులచే శ్రీ రాజేశ్వరస్వామి వారికి రుద్రరాజు నాగవెంకట సాయిరామ్ –శ్రీమతి నాగ అంజన సుష్మిత దంపతులచే శ్రీ కేశవస్వామి వారికి కోసూరు వెంకట నరసింహరాజు–శ్రీమతి అనూరాధ దంపతులచే కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారలకు అభిషేకములు, సహస్రనామార్చనలు,మధ్యాహ్నం షేక్ వలిబాషా వాదస్వర బృందం, ఆచంట వేమవరం వారిచే డోలు–సన్నాయి ఏర్పాటు చేశారు.సాయంత్రం షన్ముఖిమురళీకృష్ణ భజన మండలి, మట్టపర్రు వారిచే శ్రీ అమ్మవార్లకు కుంకుమ పూజలు, కోలాట భజన, స్వామివార్లకు ధ్వజరోహణ హహటరీత్సవములు, స్వామివార్లకు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ వెంకట రామ సత్య సూర్యనారాయణ రాజు, కార్యనిర్వాహణాధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, సిబ్బంది శేఖర్, ట్రస్టీలు, గ్రామ పెద్దలు భక్తులు ఏర్పాట్లను చేశారు.

## బాపట్ల అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక సమీక్ష



**బాపట్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఇన్చార్జ్ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారు. సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ, నక్కా ఆనంద్ బాబు, ఎం. మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. టూరిజం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నల్లమడ డ్రెయిన్ ఆధునీకరణ, బాపట్ల వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు అంశాలపై చర్చించారు.నేషనల్ హైవే 167ఎ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. గుంటూరు––నిజాంపట్నం పోర్టు రహదారి డీపీఆర్ దశలో ఉందని పేర్కొన్నారు. రూ.180 కోట్లతో రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతోందని వెల్లడించారు.శాంతిభద్రతలపై సమీక్షించి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నేరాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు.

## వైభవంగా శ్రీరామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట

నేడు ఘనంగా ఆలయ పునః ప్రతిష్ట

జగన్నాధపురంలో ఘనంగా పూజలు



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి– 27 :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు గురువారం పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండితులచే ఉదయం శ్రీ విఘ్నేశ్వరపూజ, పంచగవ్య మర్దనం, నవగ్రహకల్పము, వేదపారాయణ, మూలమంత్ర హోమం, ఔపాసన, బలిహరణ, నీరాంజన మంత్రపుష్పం సాయంత్రం నుండి మండపపూజ, పంచవిధశయన రోహణము, సర్వ యజ్ఞకుండాలలో హోమాలు, మూర్తి హోమం, శాంతిహోమం, దిశా హోమం, తత్వాను సంధాన హోమం, అంగప్రత్యంగ, రుద్ర శ్రీ సూక్తదుర్గా సూక్త హోమాలు, కళాహోమం, సాలంగ దేవతా హోమాలు, పూర్ణాహుతి, పునఃపూజ, ‘నీరాంజనమంత్రపుష్పములు, స్వస్తి వచనం, దర్బారు సేవ, తీర్థప్రసాద వితరణ, శాంతిపఠనం. జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర గొడుగుపాటి ముత్యాలమ్మ దిద్దే ముత్యాలరావు అని గొంది శ్రీనివాసరావు పూజ్యం జగన్నాధ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పెన్షన్ దారులకు ఒక రోజు ముందే ‘పెన్షన్ల పండుగ’ -- ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో మార్చి నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఫిబ్రవరి 28వ తేదీనే పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డుల్లో వార్డు అధ్యక్షులు, గ్రామాల్లో పంచాయతీ అధ్యక్షులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.బాపట్ల నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను పార్టీ కార్యాలయాలకు, సోషల్ మీడియా వేదికల్లో పంచుకోవాలని సూచించారు.

## నంది పల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

పెళ్లి అయి నాలుగు నెలలు గడవక ముందే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భార్యాభర్తలు



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27 :** బ్రహ్మంగారి మఠం మండలంలోని నందిపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలోబద్వేల్ లోని కుమ్మరి కొట్టాలు కు చెందిన పాలూరు ప్రసాద్ బైక్ మెకానిక్ పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఐతే రాజమండ్రి కి చెందిన కావ్యను నాలుగు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. బంధువుల సమాచారం మేరకు భార్యతో కలిసి సరదాగా గడిపేందు వచ్చినటువంటి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,